


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 220 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 20 శుక్రవారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-



# ప్రాంతీయ పార్టీలకే దెబ్బ?

బీఆర్ఎస్‌కు చెక్ పెట్టేందుకు బీజేపీ కూడా పెద్ద ఎత్తుగడ వేసింది. 2029లో జమిలి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు రామ్‌నాథ్‌కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం కనిపిస్తోంది.జమిలి ఎన్నికల విధానం అమలులోకి వస్తే.. పార్లమెంట్, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. దీంతో ఎన్నికల్లో జాతీయ పార్టీల ప్రభావమే ఎక్కువగా ఉంటుందని బీజేపీ భావిస్తోంది. దీంతో ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ పెద్దగా ప్రభావం చూపదని అంచనా వేస్తోంది. దీంతో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని లెక్కలు వేస్తోంది.

**బీజేపీ, బీఆర్ఎస్ డీలా పడటంతో పుంజుకున్న కాంగ్రెస్**

**ఎన్నికల అనంతరం అనూహ్యంగా**

**మారిన తెలంగాణ రాజకీయం**

**ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్**

**కారు పార్టీకి చెక్‌పెట్టేందుకు కమలం పార్టీ ప్లాన్**

**జమిలి ఎన్నికల్లో సత్తాచాటే యోచనలో బీజేపీ**

హైదరాబాద్, సెప్టెంబర్ 19, తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ ఐదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందుకే పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి 2020లో పార్టీ పగ్గాలను బండి సంజయ్‌కు అప్పగించింది. మాటలతో మాయ చేసే కేసీఆర్‌కు చెక్ పెట్టేది బండి సంజయ్ మాత్రమే అని అధిష్టానం భావించి.. అధ్యక్షుడిగా నియమించింది. తనకు అప్పగించిన బాధ్యతను నూటికి నూరు శాతం నెరవేర్చారు

మిగతా 2లో

## ఐదుగురు మంత్రులతో సీఎంగా ప్రమాణం..!

**కొత్త ముఖాలకు కేబినెట్ బెర్తులు..!**



డీల్లీ సీఎంగా అతిషీ 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. సీఎంతో కలిపి ఐదుగురు నేతలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. ఇందులో గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేయబోతున్నారు.

2

## రైతు ఏడ్చిన రాజ్యం.. బాగుపడినట్లు చరిత్రలో లేదు



పోరుబాట పట్టిన రైతుల ఆరెస్టు దుర్మార్గం

ప్రజా భవన్ చుట్టూ ఎందుకు ఇన్ని బారికేడ్లు,ఇన్ని ఆంక్షలు

ఇదేనా ప్రజా పాలనా రేవంత్ రెడ్డి

2

రుణమాఫీ చేసేదాకా బీఆర్ఎస్ వదిలిపెట్టదు

మాజీ మంత్రి హరీశ్‌రావు

దసరా నాటికి అర్హులైన రైతలందరీ

## ఖాతాల్లో రైతు భరోసా

నేడు సమావేశం కానునన్న రాష్ట్ర మంత్రి వర్గం

అనంతరం విధివిధానాలు ప్రకటించే అవకాశం

2




తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## కౌలురైతుకు భరోసా ఇవ్వలేం



పెట్టుబడి సాయంపై రైతు, కౌలురైతు తేల్చుకోవాలి

ఎవరో ఒకరికే రైతు భరోసా: కొట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2

## రెచ్చిపోతున్న వడ్డీ మాఫియా !

**అధిక వడ్డీలతో పేదల నడ్డి విరిస్తున్న వ్యాపారులు**

**వేధింపులు తాళలేక పరువు తాకట్టుపెట్టిన సంఘటనలు కోకొల్లలు**

**జీవితాంతం చక్ర వడ్డీ కడుతూ ప్రాణాలు విడిచిన వైనం**

**తాజాగా పాతబస్తీలో వెలుగులోకి మరో ఘటన**

హైదరాబాద్, సెప్టెంబర్ 19, హైదరాబాద్ మహానగరంలో అవినీతి, నేరాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. అక్రమ రీతిలో సంపాదనలు, అరాచకాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. పాతబస్తీలో ఫైనాన్సర్ వేధింపులు తాళలేక ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన గతంలో ఎన్నో చోటు చేసుకున్నాయి. తాజాగా పాతబస్తీలోని బహదూర్ పురా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ ఘటన ప్రస్తుతం ఏకంగా పోలీస్ వ్యవస్థకే ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.పాతబస్తీలో వడ్డీ వ్యాపారాలు రెచ్చిపోతున్నారు. మొన్నటివరకు ప్రశాంతంగా ఉన్న వడ్డీ వ్యాపారులు తాజాగా మరోసారి వేధింపులతో తెరపైకి వస్తున్నారు. అవసరాల నిమిత్తం అప్పు కోసం వచ్చిన వారి నుంచి అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తూ పేదల నడ్డి విరుస్తున్నారు. అప్పు చెల్లించడంలో ఆలస్యమైతే దాడులకు దిగుతున్నారు. ఇలా అవసరం నిమిత్తం రౌడీషీటర్లు, పహిల్వాన్ల వద్ద అప్పు తీసుకుని జీవితాంతం చక్రవడ్డీ కడుతూనే ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న




ఘటనలు ఉన్నాయి. రౌడీ షీటర్ల వేధింపులు తాళలేక ఎందరో మహిళలు తమ పరువుని కూడా తాకట్టు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అయితే వడ్డీ కట్టలేదని ఏకంగా మహిళలని తీసుకెళ్లిపోయినా దౌర్భాగ్య పరిస్థితులు కూడా పాతబస్తీలో జరిగాయి. హైదరాబాద్ నగరంలో వడ్డీ వ్యాపారస్తులు అందరూ ఒక పద్ధతిని అనుసరిస్తారు. అవసరంలో ఉండి తమ వద్దకు వచ్చినవారికి డబ్బులు అప్పుగా ఇచ్చి రూ.2 నుంచి రూ.4.. లేదా కొందరు ఏకంగా రూ.10 వడ్డీ వసూలు చేస్తుంటారు. తాజా ఇలాంటి ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది.పాతబస్తీలో నివసించే రహ్మాతుల్లా అనే వ్యక్తి వడ్డీ

మిగతా 2లో

## కొరియోగ్రాఫర్ జానీ అరెస్ట్

గోవాలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

నేడు రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపర్చనున్నట్టు వెల్లడి

2



మహిళా డ్యాన్సర్‌పై లైంగికదాడికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌ను ఎట్టకేలకు పో లీసులు గోవాలో అరెస్టు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించిన పోలీసులు జానీపై పోక్సో, లైంగికదాడి కేసులు నమోదు చేసిన విషయం తెల్సిందే.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## దసరా పండుగ నాటికి అర్హులైన రైతలందరీ ఖాతాల్లో రైతు భరోసా

హైదరాబాద్ సెప్టెంబర్ 19తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దసరా పండుగ నాటికి రాష్ట్రంలోని అర్హులైన రైతలందరీ ఖాతాల్లో సర్కార్ డబ్బులు జమ చేయనుందని సమాచారం. శుక్రవారం(సెప్టెంబర్) రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ భేటిలో రైతు భరోసాపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఈ పథకం విధివిధానాలపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయనుంది. ఎకరాకు రూ.7,500 చొప్పున రెండు విడతల్లో రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రకటించిన సంగతి తెలసిందే. బిఆర్ఎస్ హయాంలో ఎకరానికి రూ.5వేలు చొప్పున రెండు విడతల్లో రూ.10వేలు ఇచ్చింది.

## కౌలురైతుకు భరోసా ఇవ్వలేం

హైదరాబాద్, సెప్టెంబర్ 19: రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయింది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. రైతుభరోసాపై కీలక వ్యాఖ్యలు చేశారు. కౌలు రైతులకు రైతుభరోసా ఇస్తారా? అని మీడియా అడిగిన ప్రశ్నకు మంత్రి తుమ్మల స్పందిస్తూ.. 'అది రైతులు, కౌలు రైతులు మాట్లాడుకోవాలి అని స్పష్టంచేశారు.

200 శాతం పంట వేసిన వారికే రైతుభరోసా

రైతుభరోసా పంట సాగు చేసిన రైతులకు మాత్రమే అందిస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. '99% కాదు 200% చెప్తున్నా.. పంట వేసిన రైతులకు మాత్రమే రైతుభరోసా ఇవ్వాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వం కూడా అదే అమలు చేయబోతున్నది' అని స్పష్టంచేశారు. దీంతో రైతుభరోసాలో కోతలు తప్పవని తేలిపోయింది.

## కొరియోగ్రాఫర్ జానీ అరెస్ట్

హైదరాబాద్సెప్టెంబర్ 19 : మహిళా డ్యాన్సర్పై



లైంగికదాడికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కొరియోగ్రాఫర్ జానీమాస్టర్ను ఎట్టకేలకు పోలీసులు గోవాలో అరెస్టు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించిన పోలీసులు జానీపై పోక్సో, లైంగికదాడి కేసులు నమోదు చేసిన విషయం తెల్సిందే. పరారీలో ఉన్న జానీమాస్టర్ గోవాలో ఉన్నట్టు పోలీ సులు గుర్తించారు. గురువారం జానీమాస్టర్ను అరెస్టు చేసి, గోవా కోర్టులో హాజరుపరిచారు. శుక్రవారం ఉప్పర్పల్లిలోని రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపర్చనున్నట్టు డీసీపీ తెలిపారు.

## ప్రాంతీయ పార్టీలకే దెబ్బ...!

బండి సంజయ్. హైదరాబాద్లో మాత్రమే కనిపించే బీజేపీని పల్లె పల్లెకూ తీసుకెళ్లారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో.. పార్టీకి గతంలో ఎన్నడూ లేనంత మైలేజీ తెచ్చారు. పార్టీకి వచ్చిన ఊపుతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అంతా భావించారు. కనీసం రెండో స్థానంలో అయినా నిలుస్తుందని అంచనా వేశారు. కానీ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధిష్టానం అనూహ్యంగా బండి సంజయ్ను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. అప్పటి వరకు ఉత్సాహం ఉరకలెత్తిన పార్టీలో నైరాశ్యం నెలకొంది. క్యాడర్ డీలా పడింది. దాని ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. కేవలం 8 స్థానాలతో మూడో స్థానానికే పరిమితమైంది.మూడేళ్లు బండి సంజయ్ కష్టపడి పార్టీని తెలంగాణలో అధికార బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయంగా ఎదిగేలా చేశారు. ఒక దశలో బీజేపీ ఎక్కడుంది అన్న కేసీఆర్.. బీజీపీ పేరు ఎత్తకుండా ఉండలేని పరిస్థితి తెచ్చారు. ఇక కేంద్రంలో కేసీఆర్ కూడా గిచ్చి కయ్యం పెట్టుకున్నారు. ప్రధాని పదవిపై ఆశతో, జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న ఆలోచనతో రాష్ట్రంలో పార్టీని గాలికి వదిలేశారు. టీఆర్ఎస్ను బీఆర్ఎస్గా మార్చారు. అప్పటికే ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ.. పేరు మార్పుతో మరింత డీలా పడింది. అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ డీలా పడడంతో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకుంది. పొరుగున ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో అదే ప్రభావం తెలంగాణ ఎన్నికల్లో కనిపించింది. దీంతో జాతీయ పార్టీ అధికారంలోకి వచ్చింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది.ఇక అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్లో చేరారు. సీనియర్ నాయకులు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు బీఆర్ఎస్కు చెక్ పెట్టేందుకు బీజేపీ కూడా పెద్ద ఎత్తుగడ వేసింది. 2029లో జమిలి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు రామ్నాథ్కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం కనిపిస్తోంది.జమిలి ఎన్నికల విధానం అమలులోకి వస్తే.. పార్లమెంట్, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. దీంతో ఎన్నికల్లో జాతీయ పార్టీల ప్రభావమే ఎక్కువగా ఉంటుందని బీజేపీ భావిస్తోంది. దీంతో ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ పెద్దగా ప్రభావం చూపదని అంచనా వేస్తోంది. దీంతో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని లెక్కలు వేస్తోంది. జమిలి ఎన్నికలతో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, ఆలా కాకపోయినా రెండో స్థానంలో నిలుస్తుందని కమలం నేతలు అంచనా వేస్తున్నారు.

## రెచ్చిపోతోన్న వడ్డీ మాఫియా !

వ్యాపారుల వద్ద రూ.3 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇందుకు గాను ప్రతి 15 రోజులకు ఒకసారి 50 వేలు తిరిగి చెల్లించేలా.. ఈ లెక్కన మూడు నెలల్లో పూర్తి డబ్బును చెల్లించేలా ఒప్పందం చేసుకున్నాడు. ఇదే పద్ధతిని అనుసరిస్తూ తాను సమయానికి డబ్బు కూడా చెల్లిస్తున్నట్లుగా కూడా బాధితుడు చెప్పుకొచ్చాడు. కానీ, డబ్బులు ఇచ్చిన వడ్డీ వ్యాపారులు ఇప్పుడు మాట మారుస్తున్నారని, మరో మూడు నెలలు ఇదే విధంగా రూ.50 వేలు చెల్లించాలని, ఒప్పుకొని పక్షంలో తనపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనను 5 గంటలకు ఇంటి నుంచి తీసుకెళ్లి 9.50 వరకు చిత్రహింసలు పెట్టారని వాపోయాడు.అనంతరం తన అన్నను కూడా ఆ ఘటన స్థలానికి రప్పించి మాట్లాడారని తెలిపాడు. ఇష్టం వచ్చిన రీతిలో తమపై దాడికి పాల్పడ్డారని, తన కుటుంబ సభ్యులను కూడా చిత్రహింసలకు గురిచేస్తున్నారని తెలిపాడు. తన చేతులు, ముక్కు, తల భాగంలో తీవ్రంగా కొట్టారని.. పెదవి చిట్లి రక్తం వచ్చేలా తీవ్రంగా దాడి చేశారని చెప్పుకొచ్చాడు. ఈ ఘటనతో తాను తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నానని, తాను మిగతా వేరే సమస్యలతో కూడా సతమతం అవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇదే విషయమై బహదూర్ పురా పోలీసులకు ఫిర్యాదు చేశానని.. ఎలాగైనా ఈ సమస్య నుంచి తనను బయటపడేసి పోలీసులే తనకు సరైన న్యాయం చేయాలని వేడుకున్నాడు

## ఐదుగురు మంత్రులతో సీఎంగా ప్రమాణం..!

న్యూ ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. సీఎంతో కలిపి ఐదుగురు నేతలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. ఇందులో గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేయబోతున్నారు. ఈ సారి కొత్తగా ముఖేష్ అహ్లావత్ సైతం కేబినెట్గా ప్రమాణం సైతం ప్రమాణం చేయనున్నట్లు సమాచారం. ఆయన సుల్తాన్పురి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. అరవింద్ కేజ్రీవాల్ కేబినెట్లో మంత్రిగా కొనసాగిన అతిషి సీఎంగా నియామకయ్యారు. సీఎంతో పాటు మంత్రులు సైతం ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేస్తారని ఆమ్ ఆద్మీ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది.

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామాతో పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే. ఆ ప్రతిపాదనలకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. కేజ్రీవాల్ తన రాజీనామాతో పాటు కొత్త సీఎంగా అతిషి పేరును ప్రతిపాదిస్తూ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఎల్జీకి ప్రతిపాదనలు అందజేశారు. అలాగే, కేంద్ర హెూంమంత్రిత్వ శాఖకు సైతం ప్రతిపాదనలు పంపారు. రాష్ట్రపతి ఆమోదం నేపథ్యంలో శనివారం ప్రమాణస్వీకారం తేదీని ఎల్జీ స్వచ్ఛంగా నిర్ణయించారు. కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో సాంకేతికంగా మంత్రివర్గం మొత్తం రద్దవుతుంది. దాంతో అతిషితో పాటు మంత్రివర్గం సైతం ప్రమాణం చేయనున్నది. గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. వీరితో పాటు పలువురు ఎమ్మెల్యేలకు తొలిసారిగా కేబినెట్ బెర్తులు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రైతు ఏడ్చిన రాజ్యం.. బాగుపడినట్లు చరిత్రలో లేదు :

హైదరాబాద్ :రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో రైతులందరూ సంఘటితమై ఛలో ప్రజాభవన్కు పిలుపునిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకు పుట్టిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావు ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడికక్కడ పోలీస్ స్టేషన్లలో నిర్బంధిస్తూ వారిపై కక్ష తీర్చుకుంటోందని ఆక్షేపించారు. రుణమాఫీ కోసం పోరుబాట పట్టిన రైతన్నలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని, దీనిని బిఆర్ఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అరెస్టులు చేసిన రైతులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమది ఆంక్షలు లేని ప్రభుత్వం, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజా పాలన అంటూ డబ్బా కొట్టుకునే రేవంత్ రెడ్డి ఇదేమిటని ప్రశ్నించారు.ప్రజా భవన్ చుట్టూ ఎందుకు ఇన్ని బారికేడ్లు, ఎందుకు ఇన్ని ఆంక్షలని హరీశ్రావు అడిగారు. ప్రజాభవన్కు రైతులు తరలివస్తున్నారంటే సిఎంకు ఎందుకు అంత భయమని మండిపడ్డారు. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా మొదలైన రైతుల ఉద్యమాన్ని ఎదుర్కోవడం అంటే రాజకీయంగా వెకిలి మకిలి, చిల్లర వ్యాఖ్యలు చేసినంత సులువు కాదని అన్నారు. రుణమాఫీ ఏమైందని నిలదీసేందుకు వస్తున్న రైతులకు ఏమని సమాధానం చెబుతారని హరీశ్రావు ప్రశ్నించారు. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని ఇప్పుడది ఆయనకు, ప్రభుత్వానికి ఉరితాడు కాబోతున్నదని వ్యాఖ్యానించారు. రుణమాఫీ చేసి తీరే దాకా బిఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టబోదని, తెలంగాణ రైతాంగం కూడా వదిలిపెట్టబోదని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం చరిత్రలో ఏనాడూ బాగుపడలేదని హరీశ్రావు గుర్తు చేశారు.

# గాంధీ ఆస్పత్రిలో మాతా శిశు మరణాలపైన ప్రభుత్వం అమానవీయంగా స్పందిస్తున్నది

గాంధీ ఆసుపత్రిలో కొనసాగుతున్న మాతా శిశు మరణాల పైన భారత రాష్ట్ర సమితి తరపున ఒక నిజ నిర్ధారణ (ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని) ఏర్పాటు చేస్తామని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. పార్టీ తరపున ఏర్పాటు చేయనున్న ఈ నిపుణుల కమిటీ గాంధీలో జరుగుతున్న మరణాలపైన అధ్యయనం చేసి, గుర్తించిన అంశాలను ప్రభుత్వంతోపాటు ప్రజలతోనూ పంచుకుంటామన్నారు. పార్టీ తరపున చేసే ఈ ప్రయత్నంలో ప్రభుత్వం కలిసి రావాలని ప్రజల ఆరోగ్యాలను బాగుపరిచేందుకు బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా తాము ఇచ్చే సలహాలు సూచనలను స్వీకరించాలని కేటీఆర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గాంధీ ఆసుపత్రిలో జరుగుతున్న మరణాలపైన దృష్టి సారించాల్సింది పోయి ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన బిఆర్ఎస్ పైన ఎదురుదాడికి దిగడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్య పరిష్కారం పైన దృష్టి పెట్టాల్సింది పోయి సమస్యను పక్కదారి పట్టించే కార్యక్రమానికి తెరలేపిందని కేటీఆర్ విమర్శించారు. ఇప్పటికైనా మరణాలపై రివ్యూ చేశారా...? నాణ్యమైన వైద్యం అందించేందుకు ఫోకస్ చేశారా... లేదా? మొన్నటి బదిలీల్లో సీనియర్ డాక్టర్లను బదిలీపై పంపారన్న ఆరోపణల్లో వాస్తవం ఉందా... లేదా? అనే ప్రశ్నలకు బదులు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గాంధీ ఆసుపత్రిలో ఉన్నటువంటి అనుభవజ్ఞులైన డాక్టర్లను బదిలీ చేయడం వలన అక్కడ చికిత్సలకు తీవ్రమైన ఆటంకం ఏర్పడుతుందని విషయాన్ని గుర్తించాలని దీని అరికట్టి మరణాలను తగ్గించే ప్రయత్నం చేయాలని కేటీఆర్ సూచించరు.వైద్యం అందటం లేదు... పసి పిల్లలు పిట్టల్లా రాలిపోతున్నారు మహప్రభో అంటే బుదరజల్లుతున్నారని మాట్లాడతారా? అంటూ మండిపడ్డారు. నిజంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించినట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రైవేటుకు కొమ్ముకాయాలనుకుంటే... హైదరాబాద్ నగరం చుట్టూ నిర్మాణం అవుతున్న పెద్దాసుపత్రులు, వరంగల్ లో నిర్మాణం నడుస్తున్న అతిపెద్ద ఆసుపత్రి, బస్తీ దవాఖానాలు, గ్రామాల్లో క్లినిక్ లు ఏర్పాటు చేసే వాళ్లమా? కేసీఆర్ కిట్లు, తల్లి-బిడ్డను ఇంటి దగ్గర దిగబెట్టేలా వాహనాలు, సాదారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవటం, రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్న చోట 33మెడికల్ కాలేజీల ఏర్పాట్లు జరిగేవా? అని కెటిఅర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మాపై ఎదురుదాడి తర్వాత, ముందుగా మీ పాలనలో ఉన్న లోపాలు సరిదిద్దుకోవాలని కెటిఅర్ సూచించారు. పోయిన ప్రాణాలు తిరిగి రావు... ఆ తల్లుల కడుపుకోత తీర్చలేమనే సోయితో అలోచించి, ప్రజలు కూడా మన బిడ్డలే అని మానవత్వంతో ఆలోచిస్తే మీ పాలన తీరు కూడా మారుతుందని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న మరణాలు ఒక సంఖ్యగా మాత్రమే కనిపించడం దారుణమని అది ఒక కుటుంబానికి సంబంధించిన శిశువు లేదా తల్లి మరణం అనే మానవీయమైన కోణంలో ఆలోచించాలని కేటీఆర్ ప్రభుత్వానికి సూచించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# యుద్ధప్రాతిపదికన పాలేరు కాలువ గండి పూడ్చివేత

- మంత్రి పొంగులేటి చొరవతో తాత్కాలిక మరమ్మత్తులు పూర్తి
- 2.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

అక్షర విజేత నేలకొండపల్లి పాలేరు : పదిహేను రోజుల్లోపే పాలేరు ఎడమ కాలువ మరమ్మత్తులను తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. ఈ నెల 1వ తేదీన కురిసిన భారీ వర్షాలకు పాలేరు ఎడమ కాలువ గండి పడింది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి వెంటనే ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేసి తాత్కాలిక మరమ్మత్తులకు ఆదేశించటమే కాకుండా ఎప్పటికప్పుడు పనులను స్వయంగా పర్యవేక్షించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయించి నాగార్జున ప్రాజెక్టు పరిధిలోని 2.50 లక్షల ఎకరాల ఆయకట్టు పంటలకు నీరు అందేలా మంత్రి చర్యలు చేపట్టారు. రెండు వారాల్లోపే గండి పూడ్చివేసి పంటలకు సాగునీటిని విడుదల చేయటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.



# అర్ధరాత్రి బాసు హనుమంతు నాయుడు ను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

అక్షర విజేత గద్వాల్ టౌన్ రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో రైతులు లినేడు చలో ప్రజాభవన్ పిలుపు మేరకు రైతులకు తన మద్దతు ఇచ్చేందుకు వెళుతున్నడని ముందస్తు సమాచారం తో జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి వందశాతం రుణమాఫీ చేస్తామని సగం మందికి కూడా మాఫీ చేయకుండా రైతులను మోసం చేశాడన్నారు.అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని రైతులు నేడు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వగా అక్కడికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ హయాం లో కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ప్రజాస్వామ్య హక్కులను పూర్తిగా అణచివేస్తున్నదని ఆరోపించారు. ఆరుగ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని పేర్కొన్నారు



## కొమురవెల్లి మండల కేంద్రంలో

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి మండలం గౌరాయపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆన్లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం రోజు జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి కొమురవెల్లి మండల అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు పాల్గొని మాట్లాడుతూ జాతీయస్థాయిలో బిజెపి సంస్థగత గ్రామీణ స్థాయిలో బలోపేతానికి ప్రాథమిక సభ్యత్వ నమోదు ద్వారా ఆన్లైన్లో సభ్యత్వాన్ని అందరికీ అందించాలని మరియు మిస్డ్ కాల్ నెంబర్ 8800002024 కూడా బిజెపి ప్రాథమిక సభ్యత్వం తీసుకోవచ్చని తెలిపారు. కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాలలో అత్యధిక సంఖ్యలో గ్రామీణులని సభ్యత్వం అందించేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేసి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని మరింత బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు దండ్యాల బిక్షపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య, శక్తి కేంద్ర సభ్యత్వ నమోదు ఇన్చార్జి కొయ్యడ నవీన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఈగ కనకయ్య, బూత్ అధ్యక్షులు చల్ల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాయపురం పాఠశాలలో ఘనంగా గురువందనం కార్యక్రమం

అక్షర విజేత గట్టు 11మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం రాయపురం పాఠశాలలో గ్రామ స్వరాజ్యం 11వ వార్షికోత్సవం సందర్భమును పురస్కరించు గురువందనం కార్యక్రమంను ఘనంగా సన్మానించి, ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టు ఎంఈఓ నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గాంధీజీ కలలుగన్న రామరాజ్యం రావాలంటే దేశంలో 10 లక్షల గ్రామాలు ఉన్నాయని గ్రామాల అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని , గ్రామంలో పాఠశాలలో సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసేది ఉపాధ్యాయులేని ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేసినప్పుడే గ్రామం దేశం అభివృద్ధి చెందుతూనే ఉన్నారు, మంచి నైతిక విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేసినప్పుడు దేశ అభివృద్ధికి ఆ విద్యార్థులు ఉపయోగపడతారన్నారు. గట్టుకు చెందిన గ్రామ స్వరాజ్యం అనే సంస్థ గత 11 సంవత్సరాలుగా గట్టు మండల విద్యాభివృద్ధికి తన తోడ్పాటున అందిస్తూ సమాజ నిర్మాణానికి తోడ్పడే ఉపాధ్యాయులను సన్మానిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నందుకు సంస్థ వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ గట్టు మండల విద్యాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు.అనంతరం గట్టు మండలంలో ఉత్తమ సర్వీస్ అందించిన 11 మంది ఉపాధ్యాయులకు శాలువా మెమొంటోతో ఎంఈఓ ఘనంగా సన్మానించారు.సన్మానం అందుకున్న వారు వి. నల్లారెడ్డి గట్టు కృష్ణయ్య పి డి కృష్ణమూర్తి ఎస్ పి గట్టు అశ్విని హెచ్ ఎం రయపురం గుంటి గోపిలత ఎస్ ఓ కే జి వి వి లతా రెడ్డి హెచ్ ఎం పిఎస్ గర్ల్స్ గట్టు మహేశ్వరి ఎస్ జి టి తుమ్మల చెరువు జ్యోతి హెచ్ ఎం జోకన్ గట్టు అలివేలమ్మ ఎస్ జి టి చాగదోన శిరీష ఎస్ జి టి ఇందువాసి ఈ కార్యక్రమంలో గట్టు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నల్లారెడ్డి, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్ గ్రామ స్వరాజ్యం అధ్యక్షులు రాజు సాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్విని, కృష్ణయ్య, కృష్ణమూర్తి, పరుశురాం, రమేష్, నర్సింల గౌడ్, శ్రీనివాసులు, బుడ్డప్ప, వీరేష్, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



# మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**-సీనియర్ అసిస్టెంట్ సస్పెండ్- ఎంపీడీవో కి షోకాజ్ నోటీస్.**

అక్షర విజేత ముదిగొండ :-ముదిగొండ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విధులకు హాజరు



కాని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేసి, చర్యలు తీసుకోవాలని ఆదేశించిన అదనపు కలెక్టర్ శ్రీజ. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ విధులకు హాజరు కాని సీనియర్ అసిస్టెంట్ రాజపుత్ర బాలాజీ సింగను సస్పెండ్ కు పురమాయించారు. సెలవు పెట్టకుండా విధులకు హాజరు కాని ఎంపీడీవో శ్రీధర్ స్వామి కి సో కాజ్ నోటీస్ జారీ చేశారు. అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకరు సస్పెండ్, మరొకరికి సోకాజ్ నోటీస్ కొరకు డిప్యూటీ సీఈఓ కు ఆదేశాలు జారీ చేశారు. అధికారులపై అదనపు కలెక్టర్ శ్రీజ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎలిగండ్ల పెద్ద చెరువు మరమ్మతులు



అక్షర విజేత నారాయణపేట ఎలిగండ్ల పెద్ద చెరువు తూములో గత నెల నుండి నీరు వృధాగా పోవుతుండగా ఎలిగండ్ల మరియు యంనోనిపల్లి గ్రామాల రైతులు అందరూ కలిసి జేసిబి సహాయంతో మట్టి పోసి నీటిని నిలిపివేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సచిన్,బోయ నర్సిములు,కంపిలి హనుమంతు, వడ్డె ఆనంద్,నర్సిరెడ్డి,బోయ తిమ్మయ్య, మోసట్ల రాములు,బోయ రాములు,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణ పనులను శంకుస్థాపన

అక్షరవిజేత, దేవరకొండ రూరల్దేవరకొండ పట్టణ పరిధిలోని 15వ వార్డు పటాన్ వాడలో వృద్యాప ఆశ్రమం వద్ద నిధుల నుంచి మంజూరు అయినా 3.50 లక్షల రూపాయలతో నిర్మించనున్న వరద నీటి కాలువ ప్రహరీ గోడ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,ప్రహరీ గోడ నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్, వైస్ చైర్మన్ రఫత్ అలీ, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, కౌసర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్,యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యువజన నాయకులు సుజీత్, మైనార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పేదలకు అందాల్సిన పథకాలను అందకుండా చేస్తున్న బీజేపి

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం పేదలకు అందాల్సిన పథకాలను అందకుండా చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు ఆరోపించారు. గురువారం నగరంలోని నాగారం 80 క్వార్టర్స్ లో సిపిఎం 2వ మహాసభ నిర్వహించగా, కార్యదర్శి రేఖ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో బీజేపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపేదలకు అందాల్సిన పథకాలు అందకుండా చేసిందని, పనిదినానికి, తిండి, ఉండడానికి ఇల్లు లేక నిరుపేదలు నిరుపేదలు గానే మిగిలిపోయారని, ఉన్నోడు ఇంకా ఉన్నోడిగా ఎదిగారని ఆయన దుయ్యబట్టారు. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేయడంతోపాటు నిరుపేదలకు ఉపయోగపడే పథకాలు ప్రైవేటీకరణ చేయడంతో పేదలు అనేక ఇబ్బందులకు పడుతున్నారని అన్నారు. రామున్ని రాజకీయంలోకి లాగి ప్రజాసమస్యలను మరుగునపరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల్ని పట్టించుకొని ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, చేసుకోవడానికి చేతినిండా పని ఉండే విధంగా పథకాలను అమలు జరిపి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత మాట్లాడుతూ నాగారంలోని 80 క్వాటర్స్ లో సిసి రోడ్లు, వీధిలైట్లు,



మురికి కాలువలు, మంచినీటి కలెక్షన్లు, పింఛన్లు, జీవో నెం.58 కింద ఇంటిలోని కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు వచ్చిన వాటిపై, స్థానికంగా ఉన్న సమస్యలపై సిపిఎం పార్టీ దృష్టికి వచ్చిన సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పనిచేసి సాధించుకున్న విజయాలు కూడా ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో నిరుపేదలకు అందవలసిన పథకాలు అందకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు సునీత, జ్యోతి, ఫిరంగి బాయి, జ్యోతి, సత్యశీల, సోనీ, శాలు బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలను రక్షించాలి

**–తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు డిమాండ్**

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** జిల్లాలో ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలను రక్షించాల్సిన అవసరం ఉందని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ బి.కేశవులు కోరారు. గురువారం అఖిల పక్షం తరుపున సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని పూలాంగ్ వాగు, గాయత్రి నగర్ నుండి ముబారక్ నగర్ వరకు ఏర్పడిన అక్రమ నిర్మాణాలు, కబ్జాలు, ప్రభుత్వ పార్క్ లతో పాటు, నగర శివారులోని నిజామాబాద్–బోధన్ రహదారి పక్కనే రామర్తి చెరువు విస్తీర్ణం సుమారు 30 ఎకరాలు ఉందని, ఈ చెరువు శిఖం కొంతకాలంగా కబ్జాకు గురవుతూ ప్రస్తుతం సగం కూడా లేదని ఆయన తెలిపారు. ఇళ్లు కట్టుకున్న వారి కోసం శిఖం ప్రాంతంలో స్తంభాలు ఏర్పాటు చేసి మరీ విద్యుత్తు మీటర్లు ఇచ్చారని, కబ్జా చేసిన వారిపై చర్యల జోలికి పోకుండా మిగిలిన ప్రాంతానికి ఫెన్సింగ్ చేసి చేతులు దులుపుకొన్నారని అన్నారు. నాగారంలోని బొందెం చెరువు ఆక్రమణలపై మాత్రం ఆలస్యంగా మేల్కొన్నారని అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్–కొటార్మూర్ గ్రామాల చెరువులకు నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిని అందించిన మైనర్ కాలువ ఆక్రమణలు, బోధన్ ప్రాంతంలోనూ చెక్కి చెరువు కబ్జాకు గురైనట్లు సర్వేలో గుర్తించారని, భీంగల్ లో దాదాపు 73 ఎకరాల విస్తీర్ణంలోని రాథం చెరువు శిఖం ప్రాంతం 10 ఎకరాలకు మించి ఆక్రమణలను గురైందని, మొగిలి చెరువు, ధర్మారాయుడి కుంట ఆక్రమణలపై కూడ ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇక జిల్లాలో చెరువు శిఖాలు, కాల్వల బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపడుతుంటే నీటిపారుదలశాఖ, మునిసిపల్, రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర అక్రమార్కులు కబ్జాలకు



పాల్పడిన చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు, వాగుల నాలాలు, ప్రభుత్వ గుట్టల ఆక్రమణలపై వెంటనే సర్వే చేసి, కబ్జాలకు ఆక్రమణకు గురైన వాటి వివరాలను అధికారికంగా ప్రభుత్వము శ్వేత పత్రం విడుదల చేసి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రా తరహాలోనే అన్ని జిల్లాల్లో కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటిలను ఏర్పాటు చేసి చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల్లోని గుట్టల కబ్జాలను తొలగించబోతున్నట్లుగా ఇటీవల ఖమ్మంలో వరద బాధితులను పరామర్శించిన సందర్భంగా ప్రకటించారని ఆయన గుర్తుచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన ఆదేశానుసారంగా నిజామాబాద్ జిల్లాల్లో కూడా హైడ్రా తరహాలోనే వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కోరుతున్నామని అన్నారు. కలెక్టర్ ని కలిసిన వారిలో బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు దండి వెంకట్, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిపిఎం నాయకులు వేమయ్య, అంకం జగదీష్ సామాజిక సేవకులు, ప్రజా సంఘాల నాయకులు తూటికూర నర్సయ్య, అబ్బగోని అశోక్ గౌడ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు నాయకులు డిఎల్ఎన్ చారి, సీతార్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు

# జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు

**అక్షర విజేత గద్వాల్ టౌన్** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ డీ యు ఆధ్వర్యంలో డి పి ఒ శ్యాంసుందర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు హనుమంత్ మాట్లాడుతూ.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్స్ పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలి జోగులాంబ గద్వాల జిల్లా గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి వేలాదిమంది మల్టీపర్పస్ వర్కర్స్ అతి తక్కువ జీతానికి నెలకు 9500తో తాళం వేల తీస్తున్నారు దాదాపుగా గ్రామపంచాయతీ కార్మికులకు 5 నుంచి 6 7 నెలల వరకు జీతాలు ఇవ్వకపోవడం వలన కార్మికులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు జిల్లాలోని చిన్న గ్రామపంచాయతీలలో నెలల తరబడి జీతాలు అందని పరిస్థితి ఏర్పడుతుంది అంతేకాక ఎస్ టి లో పంపిన చెక్కులకు డబ్బులు లేక వర్కర్స్ అకౌంట్లో డబ్బులు జమ కావడం లేదు గ్రామపంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు




అందకపోతే గ్రామాలను ఎలా శు భ్రంగా చూసుకుంటారన్న విషయాన్ని అధికారులు ఆలోచించాలి డిమాండ్స్ ప్రతి నెల రెగ్యులర్ గా వేతనాలు చెల్లించాలి నెలల తరబడి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఎస్ టి ఓ లో చెక్కులను డబ్బు లు జమ చేయాలి ప్రతి ఒక్క వర్కర్ కు ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయలు అమలు చేయాలి ప్రమాద బీమా కింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలి వయస్సు మీరిందని సాకుతో కార్మికులకు మారిస్తే ఆ కుటుంబంలో ఒకరికి స్థానం కల్పించాలి రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5 లక్షలు ఇవ్వాలి సంవత్సరానికి మూడు జ్వతల యూనిఫామ్ చెప్పులు సబులు నూనెలు ఇవ్వాలి లేదా వాటికి సరిపడా డబ్బులను అలవెన్స్ రూపంలో ఇవ్వాలి కార్మికులను కార్మికులను అక్రమంగా తొలగింపులు అధికారుల వేధింపులు ఆపాలి

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి చింతరెవుల కృష్ణ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్, చంద్రారములు,రంగన్న,రాఘవేంద్ర,నాగన్న, లక్ష్మి, అనాథమ్మ,గోపాల్ , తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ డి.పోచంపల్లి



8వ వార్డులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమిషనర్ సత్యనారాయణ మరియు స్థానిక కౌన్సిలర్లతో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ గారు ఈ సందర్భంగా వారు రోడ్లను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వాడొద్దు అని ప్లె కార్డులతో ప్రదర్శించారు. అనంతరం వార్డులోని ఉన్న బస్తీ దవాఖానను సందర్శించారు. ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, గోపాల్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి క్రిష్ణ, సీనియర్ నాయకులు జక్కుల శ్రీనివాస్ యాదవ్, కుంటి నాగరాజు, ఈ శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఈశ్వర్ ముదిరాజ్, మధు, నరేష్, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల ఓటర్ల పరిశీలన కొరకు రాజకీయ పార్టీలతో చర్చ

**ఎంపీడీవో ఎండి ఇసాక్ హుస్సేన్**



చారకొండ మండలంలోని రాజకీయ పార్టీలతో ఓటర్ లిస్ట్ మార్పులపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎండి ఇస్సాకు హుస్సేన్సమావేశంనిర్మించారు. ఈసమావేశానికి పముఖరాజకీయపార్టీలనాయకులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ లిస్టులో ఔకతోకలు,మార్పులపై గ్రామాలలోని వార్డుల మాదిరిగా లిస్టును తయారుచేసి మండల రాజకీయ నాయకులతో చర్చించారు. నాయకులతో ఓటర్ లిస్టులో ఉన్న అభ్యంతరలపై చర్చించారు. తుది ఓటర్ లిస్టును త్వరలోనేవెల్లడిస్తామనిఅన్నారు. ఈకార్యక్రమం రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మి కింది బలరాం గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎదిరే రవీందర్, బిజెపి మండల అధ్యక్షుడు గజ్జె వెంకటయ్య పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్....

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**దేవరకొండ బిఆర్ఎస్ నాయకులు రుణమాఫీ కాని రైతులందరూ ఈరోజు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి తరలివెళ్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకుడు చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణలను పోలీసు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి 100 శాతం రుణమాఫీ చేస్తామని చెప్పి, వారిని మోసం చేశారని మండిపడ్డారు



అక్షర విజేత

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంల తరలింపు

–పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని



వినాయక్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ నుండి కట్టుదిట్టమైన భద్రత నడుమ సాంకేతిక లోపాలు తలెత్తిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను గురువారం బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీ.ఈ.ఎల్)కు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల తరలింపు జరిగింది. పోలీసు బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో 78 బ్యాలెట్ యూనిట్లు, రెండు కంట్రోల్ యూనిట్లను బీ.ఈ.ఎల్ కు తరలించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారు. ఈ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం




**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుతుబుల్లాపూర్ సెప్టెంబర్ 19: సూరారం మార్కెట్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా చేపట్టిన శోభయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా వేలం పాటలో లడ్డు ప్రసాదంను 1,31,000 వేలకు పండరి పూజ స్టోర్ కైవసం చేసుకోగా... చిన్న లడ్డు ప్రసాదంను పులిమామిడి పవన్ 75 వేలకు కైవసం చేసుకున్నారు. వినాయక శోభ యాత్రలో సూరారం మార్కెట్ అసోసియేషన్ కమిటీ పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఓం శాంతి పండిత్, ప్రేమ్ చందర్, ప్రభాకర్ గుప్త, అర్జున్ బాటి, ఆకాష్ బాటి, అక్షయ్ బాటి, మహేష్, మున్నా లాల్ భాటి, నాగరాజు గుప్త, శ్రావణ్, మనోజ్, రంజిత్ స్థానికులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ముగ్గురు విద్యార్థుల ఆచూకీ లభ్యం....

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
నల్గొండ జిల్లా దేవరకొండ మైనార్టీ గురుకుల పాఠశాలలో అదృశ్యమైన ముగ్గురు విద్యార్థుల ఆచూకీ లభ్యమైనట్లు సీఐ నరసింహులు తెలిపారు. పాఠశాల గోడ దూకి పారిపోయిన విద్యార్థులు బుధవారం అర్ధరాత్రి చింతపల్లి మండలం మాల్ పట్టణంలో పోలీసులకు దొరికినట్టు తెలిపారు. విద్యార్థులను దేవరకొండ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.



# ఇంటింటి సర్వేను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

–కలెక్టర్ తో కలిసి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష

–పరిశీలకులు అబ్దుల్ హమీద్ సూచన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎస్ఎస్ఆర్–2025 లో భాగంగా ఓటరు జాబితా సవరణ కోసం కొనసాగుతున్న ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయం నుండి పరిశీలకులుగా విచ్చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, నియోజకవర్గ కేంద్రాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ, ఇంటింటి సర్వే, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ ఏర్పాట్లు, స్వీప్ కార్యకలాపాలు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, దాఖలైన దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలలో నియోజకవర్గాల వారీగా ప్రగతిని సమీక్షిస్తూ, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 26 నాటితో గడువు ముగియనున్న దృష్ట్యా ఇంటింటి సర్వేను వేగవంతం చేయాలని, 100 శాతం సర్వే పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఇప్పటికే సర్వే పూర్తి చేసిన బీఎల్ఓలను అవసరం ఉన్న చోట ఇతర పోలింగ్ కేంద్రాలలో సర్వే కోసం సర్దుబాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి తిరుగుతూ జాబితాను సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగించాలని, పేర్లు, చిరునామాలు వంటివి ఏవైనా మార్పులు ఉంటే, పక్కాగా నిర్ధారణ చేసుకుని బీఎల్ఓ యాప్ ద్వారా మార్చాలని సూచించారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపి, ఐ.టీ టూల్స్ ద్వారా సరి చేయాలన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసే సమయానికే ఓటరు సవరణ జాబితా సమగ్రంగా రూపొందించబడితే, తదుపరి అభ్యంతరాలకు అంతగా ఆస్కారం ఉండదని అన్నారు. ప్రతి ఓటరుకు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటు హక్కు ఉంది అనే వివరాలు తప్పనిసరిగా తెలిసేలా బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లచే అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ఓటర్లలో చైతన్యం పెంపొందించేందుకు స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా విద్యా సంస్థలు, సామాజిక మాధ్యమాలు, బస్టాండులు తదితర రద్దీ ప్రదేశాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వేకు వెళ్లిన సమయంలో ఎస్ఎస్ఆర్–2025 అని మార్కింగ్ చేయించాలన్నారు. 15 వందలు ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అలాంటి చోట కొత్తగా మరొక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలైతే ఒకే ప్రదేశంలో రెండుకు మించి పోలింగ్ స్టేషన్లు ఉండకూడదని, పట్టణ ప్రాంతాల్లో 4 పీ.ఎస్ లకు మించి ఒకే లొకేషన్ లో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరిశీలకులు అబ్దుల్ హమీద్ సూచించారు. ఓటరు జాబితాలో ఫోటో, చిరునామా సరిగా ఉందా లేదా అన్నది ఒకటికి రెండు పర్యాయాలు క్రాస్ చెక్ చేసుకోవాలని, ఒక కుటుంబానికి చెందిన ఓటర్లు అందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటు హక్కు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, కాంపౌండ్ వాల్ తదితర వసతులు సరిగా ఉన్నాయా లేదా అన్నది ముందుగానే పరిశీలించుకోవాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని సూచించారు. బూతు లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, ఎన్నికల విభాగం కు సంబంధించిన రిజిస్టర్లు సక్రమంగా మెయింటైన్ చేస్తూ షెడ్యూల్ ప్రకారం ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా కార్యకలాపాలు నిర్వహించాలని, అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ ఎస్ఎస్ఆర్–2025 కార్యక్రమాల గురించి వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఓటరు జాబితా సవరణ, స్వీప్ ఆక్టివిటీస్, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, తదితర వాటికి సంబంధించి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలకులు అబ్దుల్ హమీద్ కు వివరించారు. అనంతరం జిల్లాలోని వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి ఓటరు జాబితా సవరణ తీరును పరిశీలకులు హమీద్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, బీఎల్ఓలు, సూపర్వైజర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతి, కిరణ్మయి, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, సహాయ ఈఆర్ఓలు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగలకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు

–సీపీ కల్మేశ్వర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనానికి మిలాద్–ఉన్–నబీ పండుగ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్క నిర్వహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సీపీ కల్మేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో దాదాపు 6000 గణేష్ విగ్రహాలు ప్రతిష్ఠించడం జరిగిందని, ప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9, 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవాలు జరుగుతున్న సమయంలోనే ఈ నెల 16న మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని 20 ప్రదేశాలలో ఉత్సవ వేడుకల ర్యాలీలు కూడా నిర్వహించడం జరిగిందని, దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించుకొని జయప్రదం చేయడం జరిగిందన్నారు. నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బాసర బ్రిడ్జి పద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం



నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం వలన ప్రజలందరూ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసారని అన్నారు. ఇవి కాకుండా మిగితా చాలా ప్రదేశాలలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ వేడుకలు అన్నింటికి సార్వజనిక్ గణేష్ మండలి, మజీద్ కమిటీలు, విగ్రహ గణేష్ కమిటీలు, అన్ని మతాల ప్రజలు, ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించారని అన్నారు. అదే విధంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ, గ్రామ పంచాయతి, మున్సిపాలటి, అబ్కారీ శాఖ, ఫైర్ సర్వీస్, ఎన్.సి.సి, గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించడం జరిగిందన్నారు. పత్రిక ప్రతినిధులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సిబ్బంది అందరూ కూడా సహకరించడం జరిగిందన్నారు. ఈ శుభ సందర్భంలో ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు.

# సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల

**అక్షర విజేత /నారాయణ పేట**నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ,మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు మ్యాతరి గోపాల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం–2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను ఉట్కూరు మండల ఎమ్మార్వో రవి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్వో సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సందకృష్ణ , ఆంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండ పట్టణ పరిధిలోని 15వ వార్డు పటాన్




వాడలోని వయో వృద్ధుల వసతి గృహం ఆవరణలో మున్సిపల్ కార్మికులతో కలిసి స్వచ్ఛదనంపచ్చదనం కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

## ఓటర్ల జాబితా పై అభిప్రాయాల సేకరణ.

**21వ తేదీ వరకు మార్పు చేర్పులకు అవకాశం**
**యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా పై రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపిఓ శ్రీలత, ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితాను సిద్ధం చేసినట్లు గుర్తు చేశారు. గ్రామాల వారీగా గ్రామపంచాయతీలలో మార్పు చేర్పునకు ఫిర్యాదులు స్వీకరిస్తున్నామని, తుది జాబితాను 28 తేదీన సిద్ధం చేయనున్నట్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు వార్డుల వారీగా ప్రతి ఓటర్లు గుర్తించి క్రమ పద్ధతిలో చేర్చాలని అభ్యంతరాలు తమ దృష్టికి తెచ్చారని వారి నుండి ఫిర్యాదులను స్వీకరించామని పేర్కొన్నారు. 21వ తేదీ వరకు మార్పు చేర్పులకు అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అరవింద్ నాయక్, కర్నాటి రమేష్ గౌడ్, తాండ్ర రవి, పి అంజయ్య, నడికూడి కృష్ణ, మహమ్మద్ కాజు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త పై అవగాహన సదస్సు

**అక్షర విజేత మహేశ్వరం** స్వచ్ఛ తా హి సేవ కార్యక్రమం లో భాగంగా మహేశ్వరం మండలం మహేశ్వరం గ్రామపంచాయతీ నందు తడిచెత్త , పొడి చెత్త పైన అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా తడిచెత్తలో ఏమి వేయాలి , పొడిచెత్తలో ఏమి వేయాలి అనేది చూపించడం జరిగింది. పరిసరాల పరిశుభ్రత పాటించడం మన భాధ్యత అని మనం మన ఇంటిని , మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వలన ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , ఎంపిడిఒ శైలజా రెడ్డి,, ఏ పి ఓ పరిమళ, పంచాయతీ సెక్రటరీ, మరియు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి మండల అభివృద్ధి అధికారి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లకు మరియు పంచాయతీ సెక్రటరీలకు సమావేశం పెట్టి రోజువారీగా చేయవలసిన పనులను గురించి వాటిని సమర్థవంతంగా నిర్వహించడం గురించి తెలియజేశారు.

# రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించాలి

**-రైతు ప్రయోజనాలే పరమావధిగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం**

**-అన్నదాతకు నష్టం చేకూర్చే డీలర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశం**

**-చీడపీడలు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన శాస్త్రవేత్తలు**

**-నిర్లిప్తంగా వ్యవహరిస్తే వేటు తప్పదని హెచ్చరిక**

**-వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ దిశానిర్దేశం**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మరో నెల రోజుల్లోపు పంట దిగుబడులు చేతికి అందనున్న ప్రస్తుత తరుణంలో చీడపీడల బెడదతో రైతులు నష్టపోకుండా సస్యరక్షణ చర్యలపై వారికి అవగాహన కల్పించాలని శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇటీవల కురిసిన ఏకధాటి వర్షాలతో వాతావరణ పరిస్థితులలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా పంటలకు దోమపోటు, ఆకుముడత వంటి తెగుళ్లు, చీడపీడలు సోకే ప్రమాదం ఉండడడంతో, వాటి నివారణ కోసం ముందస్తుగానే చర్యలు చేపట్టేందుకు వీలుగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. రుద్రూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను ఈ సమావేశానికి ఆహ్వానించగా, ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆయా పంటలకు ఎలాంటి చీడపీడలు సోకే అవకాశం ఉంది, వాటి బారి నుండి పంట దిగుబడిని కాపాడుకునేందుకు పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాత్రవేత్తలు కీలకమైన సూచనలు చేశారు. రానున్న మూడు రోజులలో మరోమారు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దరిమిలా పంటలకు నష్టం వాటిల్లకుండా చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 4.29 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, అందులో 85 శాతానికి పైగా సన్నరకం ధాన్యం సాగు చేస్తున్నారని అన్నారు. భారీ వర్షాల వల్ల వరి పంటకు ఉద్ధృత స్థాయిలో చీడపీడలు సోకే ప్రమాదం ఉన్నందున ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏడీఏలు, ఏ.ఓలు, ఏ.ఈ.ఓలు, ఇతర వ్యవసాయ అధికారులు అందరు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులతో భేటీ అయ్యి వారికి సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలని హితవు పలికారు. జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా చీడపీడల వల్ల దిగుబడులు కోల్పోయి నష్టపోకుండా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లిప్తంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా చీడపీడల కారణంగా రైతులు నష్టపోతే, సంబంధిత వ్యవసాయ అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. అదే సమయంలో రైతుల ప్రయోజనాలు కాపాడడమే ధ్యేయంగా పని చేసే వ్యవసాయ అధికారులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం కల్పిస్తామన్నారు. అదేవిధంగా రైతులకు నష్టం చేకూరేలా వ్యవహరించే ఎరువులు, విత్తన దుకాణాల డీలర్ల లైసెన్సులను రద్దు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయాలతో పాటు, అవసరం లేకపోయినప్పటికీ అధిక లాభార్జన కోసం ఎక్కువ పరిమాణంలో ఎరువులు, క్రిమిసంహారక మందులు రైతులకు అంటగట్టే డీలర్లపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా ఎరువులు, క్రిమిసంహారక దుకాణాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు సైతం దుకాణ డీలర్లను సంప్రదించకుండా, పంటలకు ఏవైనా చీడపీడలు సోకితే వ్యవసాయ అధికారులను, శాస్త్రవేత్తలను సంప్రదించాలని హితవు పలికారు. వారి సలహాలు, సూచనలను పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి ఆర్థిక పురోగతిలో పయనించాలని అన్నారు. మోతాదుకు మించి ఎరువులు, పిచికారీ మందులు వాడి ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, భూసారాన్ని కోల్పోకూడదని జాగ్రత్తలు సూచించారు. ఈ దిశగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ, అన్నదాతలు పూర్తి స్థాయిలో దిగుబడులు పొందేలా వారికి సలహాలు, సూచనలు అందించాలన్నారు. చీడపీడలు, తెగుళ్లు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పంటల మార్పిడి, స్వల్పకాలిక దిగుబడిని అందించే పంటలతో సమకూరే లాభాల గురించి అన్నదాతలకు అవగాహన కల్పించాలన్నారు. శాత్రవేత్తలు తెలియజేసిన సస్యరక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు చేరేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, శాస్త్రవేత్తలు డాక్టర్ బాలాజీ నాయక్, రాజ్ కుమార్, దివ్య, ఏ.డీ.ఏ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్.

**అక్షర విజేత తల్లాడ:**
ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబడిపూడి రంగయ్య మరియు సాతాని గూడెం గ్రామానికి చెందిన బొలిగొర్ల సురేష్ ల దశదిన కర్మ కార్యక్రమంలో మరియు జోగ్గూడెం గ్రామానికి చెందిన హట్కర్ బుల్లి సంవత్సరీక కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి నేనున్నానంటూ భరోసా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఫతే మహమ్మద్, బానోత్ నరసింహ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాదు, చింతల వెంకయ్య శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు బాదావత్ నాగరాజు బండి లక్ష్మినర్సు, ,గుగులోతురవి, అంబడిపూడి సత్యం, కొమ్మినేని కృష్ణయ్య, సత్తి వీరబాబు మెట్టెల సైదు బాబు, దుద్దుకూరు నాగేశ్వరరావు బాదావత్ బాబు, యలమద్ది యాదగిరి, హట్కర్ శంకర్, హట్కర్ జుంకీలాల్, జరపల గణేష్ లక్ష్మయ్య , అజ్మీర భీముడు, జరపల రాజేష్, జరపల రవీందర్ హ ట్కర్ పార్వతి, జరపల చిన్ని, జరపల హరిదాస్ జరపల చంద్రు నాయక్ జరపల మోతిలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ బట్టు శంకర్ నాయక్, జరపల ఫుల్ సింగ్, భూక్య లక్ష్మణ్ నాయక్,ఇస్లావత్ సామ్య బంధుమిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరులిస్ట్ అభ్యంతరాలపై సమావేశం

**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల ప్రజాపరిషత్తు కార్యలయంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు, వార్డుల వారీగా వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులతో చర్చించి అభ్యంతరాలపై సూచనలు సలహాలు ఇవ్వవలసినదిగా ఎంపిడిఓ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపీవో శివచరణ్, అన్ని రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.



# పై కోర్టు తీర్పు వచ్చేవరకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చొద్దు.

..... అంతవరకు ప్రభుత్వ, ప్రజావస రాలకు ఉపయోగించుకోండి.

..... నల్లగొండ లోని ఏ పార్టీ కార్యాలయానికి అనుమతులు లేవు.

..... ఈ విషయంలో అన్ని పార్టీలు కలిసి రావాలి.

..... మంత్రి కోమటిరెడ్డి మాటలకు, మోసపోవద్దని అధికారులకు వినతి.

..... నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.



అక్షర విజేత, నల్లగొండ బ్యూరో : నల్లగొండ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం విషయంలో తెలంగాణ హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నామని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూ పాల్ రెడ్డి అన్నారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే పై కోర్టుకు వెళ్తున్నామని, హైకోర్టు తీర్పు వచ్చే వరకు తొందరపడి జిల్లా పార్టీ కార్యాలయాన్ని కూల్చవద్దని కో రారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని వీటి కాలనీ లో గల బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నిరంజన్ వలి, చీర పంకజ్ యాదవ్ లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు నాటి మంత్రివర్గ ఆమోదంతో ఆగ్రో సంస్థకు చెందిన, ఎకరం భూమి, తాము ప్రభుత్వ నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి తీసుకొని అందులో పార్టీ కార్యాలయాన్ని నిర్మాణం చేశామని, అందులో గత మూడు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై కక్ష పూని అనేక సమావేశాల్లో పార్టీ కార్యాలయాన్ని కులగొట్టాలని అధికారులను ఆదేశించిన విషయం అందరికి తెలిసిందే అన్నారు. అప్పటి కమిషనర్, మేము అన్ని పత్రాలు మున్సిపాలిటీ కార్యాలయం నిర్మాణం అనుమతి కోరుతూ దాఖలు చేసినప్పటికీ ఏ పార్టీ కార్యాలయానికి అనుమతులు లేవని, మమ్ము మభ్యపెట్టి అనుమతులు ఇవ్వకుండా ఆలస్యం చేశారన్నారు. మున్సిపాలిటీ మాకు నోటీసులు ఇచ్చినప్పుడు, తాము ఫైన్ తో డబ్బులు చెల్లిస్తామని నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరినా మంత్రి ఆదేశంతో తిరస్కరించారన్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో హైకోర్టును తాము ఆశ్రయించామని, కానీ కోర్టు తీర్పు మాకు అనుకూలంగా రాలేదని వివరించారు. కోర్టు తీర్పును ఆసరా చేసుకున్న కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్జిమెంట్ కాపీ రాక ముందే జెసిబి లు, బుల్డోజర్లతో కార్యాలయాన్ని కూల్చి వేయాలని చూస్తున్నారని ఆరోపించారు. జడ్జిమెంట్ కాపీ అందిన వెంటనే మేము పై కోర్టు లో అప్పీల్ చేస్తామని అప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చవద్దని అధి కారులకు విజ్ఞప్తి చేశారు. అంత వరకు పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ అవసరాలకు, సమావేశాలకు వాడుకోవచ్చుని, పై కోర్టు తీర్పు వచ్చాక నిర్ణయం తీసుకోవచ్చుని, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఏ పార్టీ కార్యాలయానికి కూడా అనుమతులు లేవని, మరి అన్ని పార్టీల కార్యాలయాలకు కూడా ఇలాంటి నిబంధనలు వర్తింప చేస్తారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి కూడా కూల్చడాలే తప్ప నిర్మించడాలు లేవని, ఓవైపు రాహుల్ గాంధీ బిజెపి బుల్డోజర్ సంస్కృతి పాటిస్తుందని విమర్శిస్తుంటే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాత్రం అదే సంస్కృతిని రాష్ట్రం లో పాటింపజేస్తుందన్నారు. తమ హయాంలో ఎన్నడూ కూడా ఇలాంటి పనులు చేయలేదని ఏ పార్టీ కార్యాలయాన్ని ద్వంసం చేయాలని చూడలేదన్నారు. దయచేసి అన్ని రాజకీయ పార్టీలు కూడా ఈ విషయమై స్పందించి, ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టాలని కో రారు. అనంతరం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య లు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్, కంచనపల్లి రవీందర్ రావు, కౌన్సిలర్ మారగోని గణేష్, జమాల్ ఖాద్రి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, కందుల లక్ష్మ య్య, బడుపుల శంకర్, ఊట్కూ రు సందీప్ రెడ్డి, నారగోని నరసింహా, దొడ్డి రమేష్, మోదుగు రాజవర్ధన్ రెడ్డి, పేర్ల అశోక్, శంషుద్దీన్, బిపంగి కిరణ్, అంబటి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# కోరలు చాచిన కాలుష్యం..

కాలుష్య కుంపటిగా డంప్ యార్డు..

సోలిపూర్ లో కంపు కంపు..కరువైన నియంత్రణ


తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు..

వివిధ పరిశ్రమల నుండి వ్యర్థాలు కూడా సోలిపూర్ డంపింగ్ యార్డ్ లోనే

మున్సిపల్ కమిషనర్ చర్య తీసుకోవాలి.!

అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:షాద్ నగర్ పురపాలక సంఘం పరిధిలో ఐదవ వార్డ్ సోలిపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ కాలుష్య కుంపటిగా తయారైయ్యి,రహదారిపై నిత్యం ప్రయాణించే వారిపై విషపూరిత వాయువులు వెదజల్లుతుంది.ప్రజల ఆరోగ్యాలకు హానికరంగా మారిన వాయు కాలుష్యంపై స్థానికులు రైతులు చేసిన ఫిర్యాదులపై నియంత్రణ కరువైందని వారు





ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నగరంలో కంపు కొట్టకుండా చేస్తున్నారే తప్ప డంపింగ్ యార్డ్ దగ్గర లో ఉన్న మా పరిస్థితి ఏంటని స్థానిక పురపాలక సంఘం పరిధిలో డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన చెత్తాచెదారం ఇతర వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా పడి ఉన్న ఈ దీంతో కొంతకాలంగా కాలుతున్న ఈ వ్యర్థాలనుండి దట్టమైన పొగలు వెలువడుతున్నాయి..ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రయాణికులు మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డులో చెత్త కాలుతున్న మంటలను అదుపులోకి తీసుకొని వాయు కాలుష్యం లేకుండా చూడాల్సిన అధికారులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని చేతులు దులిపేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి.దీంతో డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల గల తండా యార్డు పక్కనుంచి రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు వెలువడుతున్న దుర్వాసన పొగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు.ఈ కాలుష్యం వల్ల పరిసరాల్లో నివసిస్తున్న ప్రజలకు రోగాలు వచ్చి ఇబ్బందులు ఎదురై ప్రాణ నష్టం జరుగితే ఎవరు బాద్యులని ఓ వైపు వర్షా కాలం సీజనలు వ్యాధులు ప్రభలుతుంటే మరోవైపు యార్డ్ ముప్పు త్రివ రూపం దాల్చింది.. సంబంధిత అధికారులు పరిస్థితి అధ్యయనం చేసి పరిసర గ్రామాల ప్రజల ఇక్కట్లు తొలగించాలని స్థానికులు పరిసర గ్రామ ప్రజలు పడుతున్న అవస్తలు గమనించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు...

## కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ విద్యాధికారి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ గురువారం



నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల, మాక్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని వెంటనే ప్రతి విద్యార్థి డేటాను పూర్తి స్థాయిలో కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి విద్యార్థి పూర్తి సమాచారం యుడైస్ లో కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులను తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు బోధన చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజ్ఞావంతులైన ఎంపీసీ, బిపిసి విద్యార్థులను గుర్తించి ఎంసెట్ కు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరయ్యేలా చూడలన్నారు. ప్రతి విద్యార్థి వారి జ్ఞానాన్ని, స్థాయిని గుర్తించి వారికి అనుగుణంగా బోధన జరగాలని అన్నారు. కళాశాలల్లో మొక్కలను పెంచడంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. కళాశాల కార్యాలయ సిబ్బంది ప్రతి విద్యార్థితో స్కాలర్షిప్ ఆన్ లైన్ చేయించి బిసి, ఎస్సీ, ఏస్టి, మైనార్టీ సంక్షేమ శాఖలకు వెంట వెంటనే ఫైల్ పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బాలుర కళాశాల(ఖిల్లా) ప్రిన్సిపాల్ కాలిక్ పాషా, మక్లూర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం, ఐలపూర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, ఆయా కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డం యాదయ్య కుటుంబానికి అండగా ఉంటాం

యాదయ్య కుటుంబానికి 77 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన బ్యాంకు చైర్మన్ తడక రమేష్

వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్

సీఈఓ సీత శ్రీనివాస్

అక్షర విజేత భూదాన్ పోచంపల్లిగడ్డం యాదయ్య కుటుంబానికి అండగా ఉంటాం అని బ్యాంకు చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ అన్నారు.పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు దేవరకొండ శాఖ నందు ఏటీఎం సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తున్న గడ్డం యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించినందున వారి కుటుంబానికి బ్యాంకు చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, బ్యాంకు పాలకవర్గం సభ్యులు, సీఈఓ సీత శ్రీనివాస్, వివిధ శాఖల మేనేజర్లు సిబ్బందితో కలిసి వారి కుటుంబానికి 77 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మరణించిన యాదయ్య కుటుంబానికి అండగా నిలవడం పట్ల దేవరకొండ బ్యాంకు ఖాతాదారులు వాటాదారులు హర్షం వ్యక్తం చేశారు.



అక్షర విజేత

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో,.. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ మున్సిపాలిటీ, జల్ పల్లి మున్సిపాలిటీ కి సంబంధించి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు లబ్ధిదారులకు అందజేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,చెక్కులు స్వీకరించిన లబ్ధిదారులు సబితా ఇంద్రారెడ్డి,కి ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని మెండోర మండల కేంద్రానికి చెందిన చిన్న మారెన్న ఇటీవల ప్రమాదవశాత్తు కాకతీయ కాలువల పడి చనిపోవడం జరిగింది. వారిది నిరుపేద కుటుంబం కనీసం దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేకపోవడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు విషయాన్ని తెలుపగా, ఆయన 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందిజేసారు.

## టీఎస్ పిఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం




అక్షర విజేత, నందిపేట్ : ఎస్.జి.ఫ్ నవీపేట్ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల సందర్భంగా బినోల పాఠశాలకు వెళ్లిన సందర్భంగా టీఎస్ పిఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ ను జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానిచారు. ఈ కార్యక్రమంలో నవీపేట్ మండల అధ్యక్షులు భూమన్న, జనరల్ సెక్రటరీ శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పిల్లలకు విద్యతోపాటు, క్రమశిక్షణ విలువలను నేర్పించాలి

### విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



అక్షరవిజేత నల్గొండ: పిల్లలకు విద్యతోపాటు, క్రమశిక్షణ విలువలను నేర్పించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డివిఎం ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నిర్వహించిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు విద్యాబుద్ధులు ఇవ్వాలని ఆస్తులు కాదని, దానిని పరిపూర్తి చేసేది ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రభుత్వ రంగంలో అనేక సమస్యలు ఉంటాయని వాటిని పరిష్కరించుకుంటూ ఉన్న వనరులతో మంచి విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు తరాన్ని తయారు చేసే వారని, ఏ ఉద్యోగంలో లేనంత సంతృప్తి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటుందని, అందువల్ల కష్టపడి పనిచేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. గతంలో పాఠశాలలు ఉండేవి కావని, చెట్ల కింద, గుళ్లో గురువులు పాఠాలు చెప్పేవారని, వాటిని గుర్తుతెచ్చుకొని కష్టపడి పనిచేస్తూ విద్యార్థులు సైతం కష్టపడి నేర్చుకునే విధంగా తయారు చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో 100% ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు కష్టపడే మనస్తత్వాన్ని ప్రాథమిక పాఠశాల దశ నుండే నేర్పించాలని, సమయాన్ని వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం బాధాకరమని, ఈ పరిస్థితులలో మార్పు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు పూర్తి కట్టుదిట్టంగా నిర్వహిస్తామని ఆ విధంగా విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు. ప్రత్యేకించి ప్రధానోపాధ్యాయులు బాగా పని చేస్తే ఉపాధ్యాయులు కష్టపడి పని చేస్తారని, అందరూ బాగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగి పని చేయకపోతే అతడు మాత్రమే నష్టపోతాడని ,అదే ప్రభుత్వ ఉద్యోగి పని చేయకపోతే ప్రజలు నష్టపోతారని అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా పనిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని హత్య చేయడానికి కుట్రలు పన్నుతున్నారు

### -నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ రాహుల్ గాంధీపై హత్య చేయడానికి కుట్రలు పన్నుతున్నాయని, అందులో భాగంగానే ఆయనపై కేంద్రంలోని బీజేపి, శివసేన పార్టీలు కించపరిచే వ్యాఖ్యలు చేస్తున్నాయని, దీన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పెర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటివల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి 243 సీట్లు వచ్చాయని దాంతో ఎన్డీఏ పార్టీలను కలుపుకొని సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసారని ఆయన గుర్తు చేసారు. ఎంపీ రాహుల్ గాంధీకి ప్రజస్పందన భాగా వస్తుందని బీజేపీ, శివసేన పార్టీలు ఆయనపై కక్షకట్టాయని, అందులో భాగంగానే ఈ పార్టీలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పిస్తున్నారని ఆయన అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ఒక భారీ కుంబకుణం జరిగిందని, దాన్ని ఎంపీ రాహుల్ గాంధీ వెలికి తీసినందుకు ఈ పార్టీలు ఆయనను హత్య చేయడానికి కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాహుల్ పై ఒక కేంద్రమంత్రి, శివసేనకు చెందిన సంజయ్ గాయక్వాడ్, డిల్లి బీజేపీ ఎమ్మెల్యే బల్వీందర్ మాల్వా, మరో ఇద్దరు ఎమ్మెల్యేలు, రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ నాలుక చీరేస్తామని ఒక టెర్రరిస్టు అని హెచ్చరిస్తున్నారని, వీరిపై కేసులను నమోదు చేసి చర్యలు తీసుకొవాలని ఆయన డిమాండ్ చేసారు. మాజీ ప్రధానులు జవహర్ లాల్ నేహ్రు, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణలు అర్పించారని, అలాంటి కుటుంబంలో జన్మించిన రాహుల్ గాంధీకి ప్రజల్లో మంచి ఆదరణ వస్తుందనే అక్కసుతో ఈ ఐదుగురు ఆరోపణలు చేస్తున్నారని, వీరి వెనకాల కేంద్రం హస్తం ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. ఇక నిజామాబాద్, కరీంనగర్ జిల్లా నుంచి 15లక్షల మంది కార్మికులు గల్ఫ్ లో ఉపాధి కోసం వీరందరు సౌదీ ఆరేబియా, ఓమాన్, ఇరాక్ తదితర దేశాలకు ఉపాధి కోసం వెళ్లరాని అన్నారు. వీరందరిని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 17న ఉత్తర్వులు జారీ చేసారని అన్నారు. చనిపోయిన గల్ఫ్ కార్మికులకు 5లక్షల రూపాయలు అందిచనున్నామని, ఇప్పటి వరకు 150 మందికి చనిపోయిన వారు నిజామాబాద్, కరీంనగర్ కు తీసుకరావడం జరిగిందని వీరందరికి 5లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నామన్నారు. గత ప్రభుత్వంలోని మాజీ సీఎం కేసీఆర్ గల్ఫ్ భాదితుల గోడును పట్టించుకొలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు గల్ఫ్ భాదితులను నాయం చేయలేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, ఆదే ప్రవీణ్, ముప్ప గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చెఫ్ విద్యతో జీవితంలో ఉపాధి అవకాశాలు

### -ఫౌండర్ రత్నకర్

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : చెఫ్ విద్యను అభ్యసించిన వారికి ప్రపంచంలో ఎక్కడైనా ఉప్యాధి దొరకుతుందని ఇన్ఫినీటి డైరెక్టర్, ఫౌండర్, చెఫ్ రత్నకర్ పెడూరీ అన్నారు. గురువారం నిజామాబాద్ బైపాస్ మార్గం ఇన్ఫినిటీ కళాశాలలో యువతి, యువకులకు వంటకాలపై కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రత్నకర్ మాట్లాడుతూ చెఫ్ విద్యను అభ్యసించిన వారు భవిషత్‌లో ప్రొఫెసర్లుగా ఎదుగవచ్చని, వీరికి ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి దొరకుతుందని, దీనిద్వారా నిరుద్యోగాన్ని నిర్మూలించవ్చని అన్నారు. కుక్కింగ్ చేయటం వేరు ప్రొఫెషనల్‌గా కుక్కింగ్ చేయటం వేరని, అలాంటి పద్ధతిలో వంటల తయారీ నేర్పుతున్నట్లు రత్నకర్ తెలిపారు. ఆహార పదార్థాలు అందరి ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని తయారు చేయటం నేర్పించటం జరుగుతుందన్నారు. చెఫ్ నేర్చుకున్న వారు ఖాళీగా ఉండరని. ప్రపంచంలో ఎక్కడైనా ఉపాధి దొరుకుతుందన్నారు. ఇక్కడ చెఫ్ నేర్చుకున్న దాదాపు 2500 మంది యువకులు వివిధ దేశాలలో ఇంటర్నేషనల్ హెూటళ్లలో చెఫ్‌గా వెళ్లి లక్షలలో సంపాదిస్తున్నారని తెలిపారు.



తెలంగాణ చెఫ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ నాగారాజు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఇప్పటి వరకు హైదరాబాద్‌లోనే నిర్వహించేవారిమి ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా కొత్త వంటకాల తయారీపై నిర్వహించే కార్యక్రమాన్ని పరిచయం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పాల్గొన్న వారు ప్రతి ఒక్కరూ వండిన వంటకం బాగుందన్నారు. కోవిడ్ తర్వాత చెఫ్‌లకు ఎంతో ప్రధాన్యత పెరింగిదన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా యువతీ, యువకులతో టాలెంట్ బయట పడుతుందన్నారు. దీనిని ఇంకా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెఫ్ ప్రొఫెషన్లు రిజ్వాన్, హమీద్, గణేష్ జోగి, రుమీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# 48వ డివిజన్లో నారి ఐలయ్యకు మరియు 47వ డివిజన్లో కొత్తపల్లి లోకేష్ కు నివాళులర్పించిన తోటరామారావు

**అక్షర విజేత ఖమ్మం :-** నగరంలో 48వ డివిజన్ వెంకటేశ్వర నగర్ మరియు మంచి కంటి నగర్ లో నివాసం ఉంటున్న హమాలి కార్మికుడు నారి ఐలయ్య మరియు 47వ డివిజన్లో కొత్తపల్లి లోకేష్ కు ఘన ఈరోజు అనారోగ్యంతో మరణించినాడు నారి ఐలయ్య భౌతిక గాయాలకు స్థానిక మాజీ కార్పొరేటర్ తోట రామారావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినారు తదనంతరము ఒక్కొక్క 5000 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసినాడు. ఈ సందర్భంగా తోటరామారావు మాట్లాడుతూ ఐలయ్య చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని వార వాళ్ల కుటుంబంతో చాలా సన్నిహితంగా ఉండేవాడిని అదేవిధంగా మొన్న జరిగిన వరద ముప్పుల దాంట్లో తన ఇల్లు కూడా మునిగిందని దానికి సంబంధించిన దూరంగా ఆలోచించేవాడని అన్నారు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం ఏమైనా ఉంటే వెంటనే వారికిచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా తోటరామారావు గారు కోరారు ఈ కార్యక్రమంలో రవీందర్ కే మహేష్ సాయి టి వెంకటేష్ తోట నాగేశ్వరరావు జట్ల కృష్ణ, బాబ్జి మధు గోపాల్ నాగరాజు వెంకన్న అనిల్ వరప్రసాద్ సంతోష్ ఆనంద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను,సిబ్బందిని సన్మానించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం నియోజకవర్గ పరిధి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మంత్రాల చెరువులో సిటీ నలు మూల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం ను మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమ పటిష్టమైన ఏర్పాట్లు చేసి శాంతియుతంగా జరగటానికి కష్టపడి పని చేసినందుకు మున్సిపల్ కమిషనర్, డి ఈ, ఏ ఈ,మేనేజర్, శానిటేషన్ సిబ్బందిని ఘనంగా శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ చుట్టుప్రక్క ప్రాంతం నుంచి నిమజ్జనానికి విచ్చేసిన భక్తులు ఏర్పాట్లు బాగున్నాయని నా దృష్టికి తేవడం జరిగిందని, మీ అందరి కృషి అభినందనీయమని తెలియజేస్తూ మరొకసారి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్శ్రీమతి దుర్గా దీప్లాల్ చౌహన్ గ, డిప్యూటీ మేయర్ విక్రం రెడ్డి , ఫ్లోర్ లీడర్ అరకల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మోర్తాడ్ లో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ మండలంలో బిజెపి అధ్యక్షులు పుప్పాల నరేష్ ఆధ్వర్యంలో గురువారం బిజెపి పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సభ్యత్వం చేసుకోవడం సులభతరంగామారిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బిజెపి నమోదు పలువురు 8800002024 నంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి, బిజెపి కార్యకర్త అందించే సభ్యత నమోదు ఫారం లో వివరాలు నింపి, బీజేపీ సభ్యులుగా చేరారని ఆయన తెలిపారు. బిజెపిలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సభ్యత్వం పొందవచ్చు అన్నారు. నమో ఆప్ ద్వారా కూడా సభ్యత్వం పొందవచ్చని ఆయన తెలిపారు. ఒకవేళ మీ దగ్గర ఫీచర్ ఫోన్ మాత్రమే ఉన్నట్లయితే, ఇతర స్మార్ట్ఫోన్ నుంచి మిస్ కాల్ ఇచ్చి తర్వాత వచ్చిన లింక్ ఓపెన్ చేసి మీ ఫోన్ నెంబర్ ఎంటర్ చేయాలన్నారు. మీ ఫోన్ కి వచ్చిన ఓటీపీని ఎంటర్ చేయగా వచ్చిన ఫామ్ లో మీ వివరాలు నింపి బీజేపీ సభ్యులు చేరవచ్చు అన్నారు. ఒకవేళ మీ ప్రాంతంలో స్మార్ట్ఫోన్ నెట్వర్క్ లేకుంటే బీజేపీ కార్యకర్త అందించే సభ్యత్వ నమోదు ఫారంలో వివరాలు నింపి బీజేపీ సభ్యులుగా చేరవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల నరేష్ సభ్యత్వ ప్రముక్ జెడి గంగారెడ్డి, ఒడ్డెం ప్రశాంత్, బోగ దేవేందర్, లింగాల రాము గౌడ్, మురళి గౌడ్, బొడిగ మోహన్, శ్రీనివాస్, హరీష్, పాల్గొన్నారు.



# రుణమాఫీ పై రైతులు మళ్లీ ఆందోళన

**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్, బాల్కొండ, నిజాంబాద్ రూరల్ నియోజకవర్గాల్లో ఆర్మూర్ డివిజన్ ఐక్య కార్యాచరణ సమితి నాయకుల పిలుపుమేరకు గురువారం ఆయా మండలాల తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు, రైతులు మాట్లాడుతూ రుణమాఫీకి ప్రభుత్వం నుంచి గడువు ఈనెల 16 వరకు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వంలో ఎలాంటి చలనం కనిపించలేదని, దీంతో ఆందోళన బాట చేపట్టాల్సి వచ్చిందని వారు తెలిపారు. ఈనెల 16న జిల్లా వ్యాప్తంగా, ఆర్మూర్ డివిజన్ పరిధిలో రైతుల ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉండగా, గణేష్ ఉత్సవాలు, రైతు ఉద్యమ నాయకులు ముత్యాల మనోహర్ రెడ్డి పరమపదించడం పట్ల ఆందోళనను వాయిదా వేశామని వారు తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆమె మేరకు ఎలాంటి చెరువులు లేకుండా రైతులు అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల ఆర్మూర్ జాతీయ రహదారి పై రైతులు ఆందోళన చేసి ప్రభుత్వానికి గడువు సైతం ఇవ్వడం జరిగిందన్నారు. రుణమాఫీపై ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆయా తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా నిర్వహించి, నిరసన తెలియజేసి ఆయా తాసిల్దార్లకు వినతిపత్రం రైతులు అందజేయడం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలను తీవ్రతలు చేస్తామని రైతు చేసిన నాయకులు స్పష్టం చేశారు.



# విద్యార్థికి సన్మానం

**అక్షర విజేత, ఏర్గట్ల :** ఇటీవల ఢిల్లీలోజరిగిన ఎన్.సీ.సీ తల్ సైనిక్ శిక్షణ క్యాంప్ కు ఎంపికై అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాదించిన సుదనవేణి సాత్వికను నిజామాబాద్ మహిళా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు,విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో బిఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న కుమారి సాత్విక ఎన్.సీ.సీ లో బంగారు పతకం సాధించడం మాకు, కళాశాలకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నతశిఖరాలు అందుకోవాలని ఆకాక్షించారు. అనంతరం సాత్విక కళాశాల ఎన్.సీ.సీ విద్యార్థినుల బృందం నుండి గౌరవవందనం అందుకున్నారు.



# జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఆరోగ్య మిత్రాలు



**అక్షర విజేత ఖమ్మం :-** ఆరోగ్యశ్రీలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాలు నిన్న హైదరాబాదులో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం జరిగిన తదుపరిన ఈరోజు జిల్లాల్లో కలెక్టర్ గారికి వారి వారి సమస్యలు తెలియజేసి ఏవో మేడం అరుణ కి వినతి పత్రం అందజేయడం జరిగినది. శుక్రవారం రోజున హెల్త్ మినిస్టర్ తో చర్చలు జరుగును వారి వారి న్యాయమైన డిమాండ్లు డీపీవో క్యాడర్ మార్పు హెల్త్ కార్డులు ట్రస్ట్ ఉద్యోగుల గుర్తించడం వంటి సమస్యలపై గురువారం రోజున ప్లకార్డు లతో కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా ఆరోగ్యశ్రీ ఉద్యోగులు శ్రీదేవి, రమ కుమారి,కృష్ణవేణి , శ్రీలత, మజీద్ , ప్రసన్న , పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి కూడా లో వినాయక లడ్డు కైవసం చేసుకున్న విష్ణువర్ధన్ రెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం** శ్రీ రామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో సరస్వతి గూడ గ్రామం లో వినాయక లడ్డు వేలంపాటలో అక్షరాల యాభై నాలుగు వేయిలు 54000 లడ్డు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదిదేవుణ్ణి ఆశీస్సులు వారికీ వారి కుటుంబానికి ఉండలని విగ్నేశ్వరుని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ లు భూసర మోని రాము,భూసరమోని యాదయ్య, తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ బుసరమోని భాస్కర్, గ్రామ పెద్దలు కాల్వ శ్రీనివాస్, భూసరమోని ముఖేష్ గోపిరెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు బి. మల్లేష్, బి శ్రీశైలం, బి రజినీకాంత్, గ్రామస్తులు పెద్దలు చిన్నలు అందరు కలిసి గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# 30 వరకు డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడగింపు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజక వర్గంలో గల మండల కేంద్రమైన భీంగల్ అంబేద్కర్ ఓపెన్



యూనివర్సిటీ దూర విద్యలో డిగ్రీ చదివే విద్యార్థులు, డిగ్రీలో ప్రవేశానికి ప్రభుత్వం ఈనెల 30 వరకు గడువు పొడిగించిందని, ఈ అవకాశాన్ని ఇంటర్ పూర్తి అయినా విద్యార్థులు సకాలంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్యలో చేరి తమ ఉన్నత స్థాయి విద్యలు పొందాలని భీంగల్ అంబేద్కర్ యూనివర్సిటీ దూరవిద్య ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్.సతీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాధ రూసుము లేకుండా ఈనెల 30 లోపు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్యాలో చేరి ఇట్టి అవకాశాన్ని ఇంటర్ పూర్తి అయిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సతీష్ కోరారు. పూర్తి స్థాయి వివరాలకు దూరవిద్యలో చేరే విద్యార్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్, 9848581970 కు ఫోన్ చేసి పూర్తి సమాచారం పొందాలన్నారు.

# మర్కుక్ మండల తహసీల్దారు ఆరిఫా ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత గజ్వేల్** మర్కుక్ మండల తహసీల్దారు అరిఫా తల్లి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. గురువారం విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ , మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ,డోర్నకల్ మండల పరిధిలోని గార్ల గ్రామంలో అరిఫా ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రతీ సోమవారం ప్రజావాణి

## భూ సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలను స్వీకరిస్తాం

## పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్

**అక్షరవిజేత, పాపన్నపేట**పాపన్నపేట మండల తహసీల్దార్



కార్యాలయంలో ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తహసిల్దార్ బి సతీష్ కుమార్ తెలిపారు. పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు భూసమస్యల పరిష్కారానికై సంబంధిత పత్రములతో దరఖాస్తులను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమర్పించాలని కోరారు. భూ సమస్యల ఆర్జీలను నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ సతీష్ కుమార్ వివరించారు. మండలంలోని ప్రజలు, రైతులందరూ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈనెల 22న గాన మాధురి

**అక్షర విజేత ఖమ్మం:-** గాంధీచౌక్ వర్తక సంఘ భవనం లో ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ మధుర గీతాలు గాన మాధురి ఉంటుందని ఈ కార్యక్రమం సాయంత్రం 6:00 గంటల నుండి కొనసాగుతుందని అధ్యక్షులు ఎస్.కె. అంజాద్ పాషా తెలిపారు . ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ , సుధా డైరెక్టర్ ముక్తర్ షేక్ పాల్గొంటారని అన్నారు . సీనియర్ గాయకులు ఎస్.కె.అంజాద్ పాషా , కె.జనార్దన్ రావు , యం.డి. జాఫర్ , ఎస్. ప్రకాష్ , ఆకుల గణపతిరాజు మరియు గాయనీమణులు సీనియర్ గాయకురాలు 32 గం?ల రికార్డ్ గ్రహీత శ్రీమతి మాలతీ నాయుడు , శ్రీమతి క్రిష్ణ శబరి , శ్రీమతి స్వప్న తదితరులు పాల్గొని మధుర గీతాలను ఆలపిస్తారని పేర్కొన్నారు . దీనిలో భాగంగా ఖమ్మం ఘంటసాల సింగర్ దేవిప్రియ కు ప్రత్యేక



సన్మానం ఉంటుందని ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతులుగా రవీందర్ , మొగిలి , రాంబాబు లు వ్యవహరిస్తారని అన్నారు . కావున కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . దీనికి ప్రత్యేక సౌండ్ సిస్టంను తిరుమల సౌండ్ సిస్టం వారు అందిస్తారని పేర్కొన్నారు .

# ఆర్మీ జవాన్ ను సన్మానించిన ఉపాధ్యాయులు

**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని బుస్సాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి హరి కృష్ణ, దూద్ గాం గ్రామానికి చెందిన విద్యార్థి 2021 సంవత్సరంలో ఆర్మీ జవాన్ గా నియమితుడై పాఠశాలను సందర్శించిన సందర్భంగా, విద్యార్థులందరి ముందు గతంలో ఫేర్వెల్ డే సందర్భంగా విద్యార్థుల ఇంటర్వ్యూలో భవిష్యత్తులో నీవు ఏమౌతావని అడిగినప్పుడు చెప్పిన సమాధానం, నేను జవాన్ నైతాను సార్! అన్న జ్ఞాపకాలను అక్షరసత్యంగా చేసి నిరూపించుకున్న విద్యార్థుడిని సన్మానించి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్మీ జవాన్ హరికృష్ణ మాట్లాడుతూ గురువుల ఆశీస్సులతో ప్రస్తుతం తాను ఆర్మీ జవాన్ గా అస్సాం పరిసర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్నానని తెలిపాడు. అక్కడి ఆర్మీ విశేషాలను ఉపాధ్యాయులు, విద్యార్థులతో పంచుకున్నాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ ఈ సన్మానం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు జింధం నరహరి, చెవిటి భూపతి, అరుంధతి, రాజేశ్వర్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు పెట్టాలి

## ఏఐటియుసి డిమాండ్

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం తుక్కుగూడ ఫ్యాబ్ సిటీ పారిశ్రామిక ప్రాంతంలో ప్రీమియర్ సోలార్ పరిశ్రమలో , గ్లిట్జ్ కాంట్రార్ కార్మికులను తీవ్రంగా దోచుకుంటూ కనీస వేతనాలను అమలు చేయకుండా బెదిరింపులకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు పెట్టి శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జాయింట్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పరిశ్రమలలో కార్మికుల శ్రమ దోపిడీ అధికం అయ్యిందని ప్రశ్నించిన కార్మికులను పనిలో నుండి తొలగించి అభద్రత భావానికి గురిచేసి కార్మికులను భయపెట్టి పనిచేయుచుకుంటున్నారని వారు ఆరోపించారు,

బ్రతుకు తెరువు కోసం ఇతర జిల్లాల నుండి వలస వచ్చి పరిశ్రమలలో పనులు చేస్తున్న వారి పైన కాంట్రాక్టర్లు ఆర్థిక దోపిడికి పాల్పడడమే కాకుండా కార్మికులపై దౌర్జన్యాలు చేయడం చట్ట విరుద్ధమని ఆయన మండిపడ్డారు.కార్మికుల శ్రమను దోపిడి చేసే కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి. దత్తు నాయక్, డిమాండ్ చేశారు.



# గర్భిణిలకు పోషకాహారం అందించాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ కేంద్రంలో గల ఐసిడిఎస్ భీంగల్ ప్రాజెక్టు పరిధి స్థాయిలో భీంగల్ లో గల ఎల్.జె హాలులో గురువారం గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, 5 సంవత్సాలలోపు పిల్లలకు అందించే



పోషకాహారంపై, పోషకహారం తయారు విధానంపై, పూర్వపు ప్రాథమిక విద్య, నూతన సిలబస్ పై తల్లులకు, అంగన్వాడి కార్యకర్తలకు, ఆశ వర్కర్లకు, ఏఎన్ఎం, అంగన్వాడి ఆయాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి షెక్ రసూల్ బీ, ఆర్మూర్ డి.ఎం.హెచ్.ఓ రమేష్, భీంగల్ వైద్యాధికారి అజయ్ పవర్, జిల్లా ట్రైనింగ్ మెడికల్ అధికారి స్వాతి సులోచన విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని భీంగల్ ప్రాజెక్ట్ అధికారిని సిడిపిఓ స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులు మాట్లాడుతూ, గర్భిణి స్త్రీలకు, ఐదు సంవత్సరాల చిన్నారులకు ప్రత్యేకమైన పోషక ఆహార అందించే విధానంపై, పోషకాల ఆహారాలు తయారు చేయు విధానంపై ప్రయోగాత్మకంగా, పోషక ఆహార వంటలను చేయించి, చిన్నారులకు, తల్లులకు భోజనం అందించారు. అంతే కాకుండా నూతన సిలబస్పై అవగాహన ముఖ్యఅతిథిగా విచ్చేసిన అధికారులు కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. అంగన్వాడీలలో చిన్నారుల విద్యపై, ఆటలు, పాటలు పాడించారు. ఆటలు, పాటలు, పాడిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ రాంబాబు, భీంగల్ ప్రాజెక్టు పరిధిలోని ఆయా మండలాల ఐసిడిఎస్, సూపర్వైజర్లు శ్రీదేవి, అరుణకుమారి, భీంగల్ మండల సూపర్వైజర్ లు సవిత, నాగలక్ష్మి, గంగా హంస, సరస్వతి, శారద, మంజుల, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీంగల్ ప్రాజెక్టు అధికారిని సిడిపిఓ స్వర్ణలత, ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి, ఆయా మండలాల ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

అక్షర విజేత

# వచ్చే నెలలో రేషన్ కార్డులు ఇస్తాం కెఎల్ఆర్



అక్షర విజేత మహేశ్వరంబ్రోకర్లను నమ్మొద్దు - పారదర్శకంగా కార్డులు జారీ కేబినెట్ సబ్ కమిటీ విధివిధానాలు త్వరలో వెల్లడిఅర్హులైన 15 లక్షల మందికి కొత్త ఆహార భద్రత కార్డులు,తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, చెప్పారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఆహార భద్రత కార్డుల జారీపై విధివిధానాలు ప్రభుత్వానికి అందించగానే వచ్చే అక్టోబర్ నెలలోనే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.ఆన్ లైన్, అఫ్ లైన్ దరఖాస్తులు మా తుక్కుగూడ కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంచుతామని కేఎల్ఆర్ తెలిపారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల కొత్త కార్డులు మంజూరు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తుందన్నారు.రేషన్ సరుకులపై ఎంత భారమైనా... పేదోడికి అండగా ఉండేందుకు ప్రజాపాలన కొనసాగుతోందన్నారు కేఎల్ఆర్. లబ్ధిదారులు బ్రోకర్లకు డబ్బులు ఇచ్చి మోస పోవద్దన్నారు లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన పేదలందరికీ కార్డులు జారీ చేస్తుందని కేఎల్ఆర్, తెలిపారు.

# చెన్నాపురం గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకున్న ఎమ్మెల్యే జారె



రచ్చబండ కార్యక్రమం నేరుగా అధికారులతో ప్రజల ముఖాముఖి



అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కన్నాపురం పంచాయతీ చెన్నాపురం గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రతిష్టాత్మకంగా మీ ఎమ్మెల్యే మీ ఊరిలో అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజా పాలనలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఈ గిరిజన గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు దత్తత తీసుకుంటున్నట్టు తెలిపారు అలాగే గ్రామస్తులను అధికారులను గ్రామంలో చెట్టు నీడన కూర్చోబెట్టి నేరుగా గిరిజనులకు అధికారులకు ముఖాముఖి ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు వారి సమస్యలకు అధికారుల నుంచి వెంటనే సమాధానాలు రాబట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రజా పాలనలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరవ్వాలని గ్రామస్తులకు ఉన్న సమస్యలు అధికారుల సమక్షంలోనే పరిష్కరించబడాలని ప్రతి శాఖకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించటానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని.అలాగే ప్రతి సమస్యను డాక్యుమెంటరీ రూపొందించి తనకు అందించాలని తద్వారా ప్రభుత్వానికి నివేదించి నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి మార్గం సుగమం అవుతుందని. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు ప్రథమ పాత్ర పోషించాలని నేను అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి విధులు నిర్వహించాలని. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తుమ్మ రాంబాబు. మొగళ్ళపు చెన్నకేశవరావు. జూపల్లి ప్రమోద్. చిన్నంశెట్టి సత్యనారాయణ.మిండా హరి. ఆలీబాబా. తాసిల్దార్ కృష్ణ ప్రసాద్. కృష్ణ. తదితరులు పాల్గొన్నారు,

# పరిష్కార వేదికలో వినతుల వెల్లువ

అక్షర విజేత, ఏర్గట్ల : ఏర్గట్ల మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్ర కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై సి.జి.ఆర్.ఎఫ్ ఆధ్వర్యంలో పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా సి.జి.ఆర్.ఎఫ్ చైర్ పర్సన్ నారాయణ మాట్లాడుతూ మోర్తాడ్ సబ్ డివిజన్ లోపల ఏర్గట్ల సబ్ స్టేషన్ లో రైతులు గాని ఇండస్ట్రీస్ వాళ్ళు గాని మిగతా కేటగిరికి సంబంధించిన వాళ్ళు కానీ వాళ్ల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో గురువారం ఇక్కడికి రావడం జరిగిందన్నారు. మోర్తాడ్, కమ్మర్పల్లి, బషీరబాద్, ఏర్గట్ల సబ్ స్టేషన్ లో పబ్లిసిటీ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని, అధిక లోడ్ లో వోల్టేజ్ నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ఆవశ్యకత పాత ట్రాన్స్ఫార్మర్ల నియంత్రికల ఏర్పాటు అలాగే మీటర్ పేరు మార్పులో ఆధార్ కి మీటర్ పేరుకి వత్యాసం, కొందరికి అధిక బిల్లుల సమస్యమొదలైన ఫిర్యాదులు సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మెంబర్ అఫ్ టెక్నికల్, ఎల్ కృష్ణ మెంబర్ అఫ్ ఫైనాన్స్, ఎం రాజా గౌడ్, ఇండిపెండెన్స్ మెంబర్, ఏఈ సురేష్, ఏడి వినోద్, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : హైదరాబాద్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను గురువారం మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, గాజుల సుజాత, కావేరి పద్మ, అపర్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు మర్యాదాపుర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.



# మిలాద్ ఉన్ నబి సందర్భంగా భారీ ర్యాలీ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగజ్ నగర్ మహమ్మద్ ప్రవక్త జన్మదినం, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించి,3 వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జామ మసీదు నుండి ముస్లిం సోదరులు ర్యాలీప్రారంభించి పట్టణంలోని ప్రధానవిధుల గుండా ర్యాలీ కొనసాగించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 17 నుండి స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలు కొనసాగించాలి



అక్షర విజేత, ఆర్మూర్ : బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని అన్ని గ్రామాల్లో జిల్లా కలెక్టర్, జిల్లా డి.ఆర్.డి.ఏ అధికారి ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఈ సేవ పై ఆయా గ్రామాల మహిళా సంఘ సభ్యులకు, ఐకెపి శాఖ అధికారులకు, అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, జిపి సిబ్బందికి అవగాహన సదస్సులు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరణపై, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాడం జరిగిందని ఏపిఎం డి.ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు, వివోఏలు, వివోలు, ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణం సర్ సిల్క కు చెందిన మాజీ కౌన్సిలర్ కచ్చుక్కాయల అంజయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ కౌన్సిలర్ దెబ్బటి శ్రీనివాస్, సింగం సదానందం తదితరులు ఉన్నారు.

అక్షర విజేత

## ఓటర్ జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించిన మండల అధికారి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో వేల్పూర్




మండల ఎంపీడీఓ బాలకిషన్ గురువారం బిఎల్ఓ లతో ఓటర్ జాబితాపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో అతికించిన ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఓటర్లు ఆయా సంబంధిత బిఎల్ఓ లకు సూచించాలని ఎంపీడీఓ తెలిపారు.

## ఓటరు జాబితా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కొమురవెల్లి మండల అధ్యక్షులు

**అక్షర విజేత, కొమురవెల్లి:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ జిల్లా



కలెక్టర్ ఆదేశాల మేరకు కొమురవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితా పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల కొమురవెల్లి మండల నాయకులు పాల్గొన్నవారు బిజేపీ పార్టీ అధ్యక్షుడు బూరుగోజు నాగరాజు, బిజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్, సిపిఎం పార్టీ అధ్యక్షుడు సతిరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై దిశ సమావేశంలో రఘునందన్ రావు ఫైర్

**సంగారెడ్డి**గురువారం జరిగిన దిశ సమావేశంలో ఎంపి రఘునందన్ రావు పాల్గోన్నారు. ప్రభుత్వ భూముల కబ్జాలపై అయన మండిపడ్డారు. మున్సిపల్ కమిషనర్లు గైర్హాజరు కావడంపై ఎంపి రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రయివేటు సర్వే నంబర్లో అనుమతి తీసుకుని ప్రభుత్వ భూమిలో ఇండ్ల నిర్మాణం చేస్తున్నారు. వందల అపార్ట్మెంట్లు ప్రభుత్వ భూమిలో నిర్మాణం అవుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు వెనువెంటనే ఇంటి నెంబర్లు ఏలా వస్తున్నాయి. ఏదైనా జరిగితే అమాయకులు బలి అవుతున్నారని అయన అన్నారు

## స్టీల్ బ్రిడ్జ్ పై ఆకతాయిల హల్ చల్

**హైదరాబాద్**ఆర్టీసీ క్రాస్ రోడ్ నాయిని నర్సింహారెడ్డి స్టీల్ బ్రిడ్జ పై బైకులతో ఆకతాయిలు విన్యాసాలు హద్దు దాటుతున్నాయి. స్టీల్ బ్రిడ్జ్ పై పోలీసుల నిఘా వైఫల్యం తో ఆకతాయిలు రోజు రోజుకి రెచ్చిపోతున్ఆరు. సరైన నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో స్టంట్ లు నిర్వహిస్తున్నా, చిక్కడపల్లి పోలీసులకు పట్టింపు లేకుండా పోయింది.,

# పేకాటకు అడ్డాగా మారిందా





**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ డివిజన్ పరిధిలోని పలు మండలలు పేకాటకు కేరాఫ్ అడ్రస్ గా మారాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల పోలీసులు జరుపుతున్న దాడుల్లో పెద్ద మొత్తంలో నగదు పట్టుబడటం, పైగా పేకాట రాయుళ్లు ఇతర ప్రాంతాలకు చెందిన వారు కావడం, పలు అనుమానాల కు తావిస్తోంది. రిక్రియేషన్ క్లబ్బులను మూసివేయడంతో, కొందరు నిర్వాహకులే స్వంతంగా పేకాటను ఎక్కువగా ఆడిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇటీవల జరుగుతున్న దాడులు ఇందుకు నిదర్శనంగా, అద్దం పడుతున్నాయి. నగదు, సెల్ఫోన్లతో పాటు, కార్లు కూడా సీజైన వాటిలో వుంటున్నాయి. పట్టుబడిన పేకాటరాయుళ్లలో జిల్లాలోని ఇతర సుదూర మండలాలకు చెందిన వారు కూడా ఉండడం గమనించాల్సిన విషయం. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మండలాల్లోను మోర్తాడు, కమ్మర్పల్లి, ఏర్గట్ల ,తదితర మండలాల్లో పేకాట జోరుగా సాగుతున్న విషయం బహిరంగ రహస్యమే. అయితే ఈ మండల కేంద్రాల్లో పేకాట నిర్వహణ కూడా పలువురు వ్యక్తుల ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. పేకాట నిర్వాహకులు ముందస్తుగానే పేకాటరాయులకు సమాచారం అందించి, ఎంపిక చేసిన స్థలాలకు వారిని చేరుస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎక్కడ కూడా ఎలాంటి సమాచారం లీకు కాకుండా పగడ్బందీగా పేకాటను నిర్వహిస్తుండడంతో పేకాట రాయుళ్ళు కూడ ఈ ప్రాంతానికి ఎక్కువగా వస్తున్నట్లు తెలుస్తోంది. పేకాటలో కూడా లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. అయితే పట్టుబడిన సొమ్ము మాత్రం తక్కువగా ఉండటం వెనుక డబ్బులు ఆన్లైన్ లోనే ఎక్కువగా బదిలీ అవుతున్నట్టు గుర్తించారు. పేకాట ఆడే స్థలానికే నిర్వాహకులు సకల సౌకర్యాలను కూడ, అందుబాటులోకి తెస్తున్నట్లు తెలుస్తోంది. మందు, విందులు కూడ అక్కడే జరుగుతున్న విషయం బహిరంగ రహస్యమే. ఒక్కో ఆటకు కిట్టు రూపంలో కొన్ని డబ్బులు పక్కన పెడుతూ వాటితోనే ఎలాంటి బ్రేక్ లేకుండా పేకాటను నిర్వహిస్తున్నట్లు సమాచారం. అత్యంత సేఫ్ గా పేకాటన నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పేకాట రాయుళ్లు, ఇక్కడ నిర్వహిస్తున్న పేకాట కేంద్రాలకు వచ్చి, పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. పేకాట ఆడే స్థావరాలు కూడా అత్యంత పకడ్బందీగా ఎంపిక చేస్తూ నిర్వహణను చేపడుతున్నట్లు సమాచారం. రాత్రి సమయాల్లో కూడా పేకాట నిర్వహించేందుకు, అవసరమైన లైట్ ఏర్పాట్లు కూడా చేస్తున్నారని సమాచారం. ఇటీవల జరిగిన దాడుల్లో పేకాట స్థావరంలో రౌండ్ టేబుల్ను ఏర్పాటు చేయడం గమనార్హం. పేకాట రూపంలో లక్షల రూపాయల వ్యాపారం జరుగుతుండడం బహిరంగ రహస్యంగా, వినిపిస్తున్నప్పటికిని కూడ, కూత వేటు దూరాల్లో ఉన్న పోలీస్ శాఖకు మాత్రం సమాచారం తెలియకపోవడం ఏంటన్నది ప్రశ్నార్థకమే. పోలీసుల దాడుల్లో పేకాటరాయలు పట్టుబడడం సర్వసాధారణంగా మారిన కూడా, ఇటీవల జరిగిన దాడుల్లో పెద్ద పెద్ద తలకాయలు బయట పడుతుండడం, నగదు పట్టుబడటం, సెల్ ఫోన్లు కార్లు కూడా సీజ్ అవడం, అనుమానాలను రేకిత్తిస్తోంది. కిందిస్థాయి సిబ్బందికి సమాచారం తెలిసినా కూడ, అది పై వరకు వెళ్లకపోవడం వల్లే, ఇలాంటి పెద్ద పేకాట స్థావరాలు బయట పడడం లేదన్నది ప్రస్తుతం చర్చగా మారింది. ఇప్పటికే గంజాయి వ్యాపారం, వినియోగం విపరీతంగా పెరిగిన, ఈ ప్రాంతంలో పేకాట కూడా జోరందుకోవడం పలు కుటుంబాల పాలిట శాపంలా మారుతుంది. అప్పుల పాలై అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. బహిరంగ రహస్యంగా జరుగుతున్న ఈ పేకాట విషయంలో, పోలీసులు పూర్తిస్థాయిలో నిఘా పెట్టకపోవడం వల్లే పరిస్థితి పునరావృతం అవుతుందని తెలుస్తుంది. ఇప్పటి కైనా ఉక్కుపాదం మోపి పేకాట ను పూర్తిగా అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. నిర్వాహకులపై గట్టి నిఘా పెడితేనే పేకాట కు అడ్డు పడుతుందని, ఆటగాళ్లకు అందే సమాచార వ్యవస్థ పై కూడ దృష్టి సారించాల్సిన అవసరం కూడ ఉందన్నది వాస్తవం. క్రింది స్థాయి పోలీసులకు పేకాట జరిగే స్థావరాలపై సమాచారం ఉన్నప్పటికీ, ఉన్నత అధికారులకు, సంబంధిత మండల స్థాయి అధికారులకు సమాచారం అందించకపోవడం వెనుక అంతర్యం ఏమిటోనని సర్వత్ర పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### కలెక్టర్ పమేల సత్పతి

**కరీంనగర్**ఊరును శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పలువురు పారిశు ద్ధ్య కార్మికులకు ఆరోగ్య కార్డులు, బీమా పత్రాలు, విధుల నిర్వహణకు అవసరమైన రక్షణ సామగ్రి అందజేశారు. సఫాయి మిత్ర సురక్ష కింద కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని సుమారు 1300 మంది పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య కార్డులు అందిస్తామన్నారు. ఒక్కో కార్మికుడికి పంచాయతీ, మున్సిపల్ తరపున రూ.440 చెల్లించి ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, జీవన జ్యోత కింద రూ.2 లక్షల వరకు ప్రమాద, సహజ మరణాలకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పనులకు వచ్చేటప్పుడు ఆరోగ్య కార్డులు వెంట తెచ్చుకోవాలని కార్మికులకు సూచించారు.

విధులు ముగించుకున్న తర్వాత తప్పనిసరిగా స్నానం చేసి ఇళ్లకు వెళ్లాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. రాష్ట్రంలోనే తొలిసారిగా కరీంనగర్ జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఆసుపత్రికి ఆరోగ్య కార్డును వెంట తీసుకెళ్లి అన్ని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్మికులకు నెలకోసారి వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతోపాటు ఐరన్ , విటమిన్ సీ మాత్రలు



అందించాలని వైద్యారోగ్య సిబ్బందిని కోరారు. యూనిసెఫ్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ వెంకటేష్ మాట్లాడుతూ. పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పదేళ్ల కిందట ఫ్రాన్స్ దేశంలో తడి, పొడి చెత్తను వేరుగా సేకరించడం చూశానన్నారు. ప్రస్తుతం మన దేశంలో ఈ విధానం అమలవుతుండటం సంతోషంగా ఉందన్నారు. మిగతా జిల్లాల కంటే కరీంనగర్ లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. డీఎంహెచ్ఓ సుజాత మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నెలకోసారి అన్ని వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డీఆర్డీవో శ్రీధర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు ఆవరణలో పలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ వైద్యాధికారి సౌమ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com